వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 2, ఫిబ్రవరి 2025 16 పేజీలు

## శాసనమండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



16లో.. ఎమ్మెల్సి ఎన్నికలపై జిల్లా కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఈఓ

2లో..



# రాజకీయ యుద్ధ భేరి బీసీలకు రాజకీయ పరిక్షనా?

అన్ని కులాలు ఒకే వేదికపై శంఖారావం పూరించనున్నారు ...
నగరంలో వాడీ వేడి రాజకీయ చర్చ...
రాజకీయ యుద్ధభేరితో బీసీల్లో చైతన్యం ..
సభ పైనే అందరి దృష్టి..

**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త :** హన్మకొండ జిల్లా కేంద్రంలో నేడు జరిగే రాజకీయ యుద్ధ భేరి సభ బీ సీ లకు ఒక పరీక్ష మాదిరిగా ఉంది. సభ సక్సెస్ అయితే ఒక రకం ,సక్సెస్ కాకుంటే మరో రకం . ఈ సభ తో చాలా మంది నాయకులు , కార్యకర్తలు వారి రాజకీయ భవిష్యత్ అంచనాలు వేసుకుంటున్నారు. అనతి కాలంలోనే పంచాయితీ ఎన్నికలు ,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉండడం చేత ఊహల పల్లకిలో ఊగిసలాడుతున్నారు. వారి వారి జాతకాలను పరీక్షించు కోనున్నారు. ఇది అంత ఒక తంతు అయితే బీ సీ లు ఏకం అయితే మన భవిష్యత్ ఏంటని అగ్ర కులాల్లో గుబులు మొదలయింది.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ



2లో..

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ ఎనిమిది మంది మావోయిస్టులు మృతి

**ములుగు క్రైం, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ మావోయిస్టులకు వరస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇటీవల పూజర్ కాంకేర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో 12 మంది మావోయిస్టులు చనిపోయిన విషయం తెలిసిందే.. బీజాపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవి ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు డిఆర్జీ ఎస్టీఎఫ్ కోబ్రా 202 సిఆర్ పిఎఫ్ 222 బలగాలు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో శనివారం ఉదయం భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మధ్య హోరాహోరీగా కాల్పులు జరిగాయి.

## రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో ములుగు పోలీసుల పతకాల పంట..



16లో..

పోలీస్ క్రీడాకారులను అభినందించిన ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్

**ములుగు జిల్లా క్రైమ్, ప్రభాత వార్త,** కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో ములుగు జిల్లా పోలీసులు పథకాల పంట పండించారు. మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో ములుగు జిల్లా పోలీసులు9 విభాగాల్లో 12 మంది క్రీడాకారులు ఏకంగా 12 పతకాలను సాధించి రికార్డు సృష్టించారు. ఇందులో రెండు బంగారు పతకాలతో పాటు మూడు రజతం, నాలుగు కాంస్యం పతకాలను గెలుచుకున్నారు.

16లో..



# సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు


మధ్యాహ్నభోజన నిర్వాహణ సక్రమంగా జరుగాలి
జిల్లా విద్యాశాఖాధికారి మామిడి జ్ఞానేశ్వర్

**నల్లబెల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** ఉపాధ్యాయులు తమ కర్తవ్య నిర్వాహణను సక్రమంగా నిర్వహించాలని అదేవిధంగా సమయపాలన పాటించకున్నట్లయితే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాధికారి మామిడి జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట జిల్లా పరిషత్ సెంకడరి పాఠశాల రుద్రగూడెం జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాల శనిగరం జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. నారక్కపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను తమ సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకొని రాభోయే పరీక్షల్లో ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా రాయడంతో పాటు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన సూచించారు.

# రాజకీయ యుద్ధ భేరి బీసీలకు రాజకీయ పరీక్షేనా?

**మొదటిపేజీ తరువాయి**

ఏకంగా మా ఓటు మాకు చాలు మీ ఓటు మాకు వద్దు అని నిర్దాక్షిణ్యంగా ప్రకటించారు. దీంతో అగ్ర కులాల్లో కొంత మేధోమథనం ప్రారంభమైంది. ఒక తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పక్క రాష్ట్రాల నుండి ముఖ్య అతిథులుగా ఎంపీ లు పాల్గొనడం సభకు ప్రాధాన్యత నెలకొంది. సభతోనే కాకుండా ఇదే పౌరుషం ,ఇదే దూకుడు ఎన్నికల్లో గెలిచే వరకు వుండాలని పలువురు రాజకీయ ప్రముఖులు అంటున్నారు. సభకు బీ సీ లు ఎవరికి వారే ఇష్టంగా వస్తున్నట్టు సమాచారం. సభ తర్వాత రాష్ట్రంలో ఎన్నో రకాల రాజకీయ పరిణామాలు చోటు చేసుకోనున్నాయి. బి సి ఏకమై రాజకీయ యద్ధానికి పునుకొనున్నారు.నువ్వా నేనా అనే పరిస్థితులు ఉన్నాయి.





# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ



**మొదటిపేజీ తరువాయి**

ఈ కాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు చనిపోయారు.కాల్పుల అనంతరం ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టిన భద్రతా బలగాలకు భారీగా ఆయుధాలు లభ్యం అయ్యాయి. ఇన్సాస్ రైఫిల్ బిజిఎల్ లాంఛర్లు సహ అనేక ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.ఇంకా అడపాదడపా ఎదురుకాల్పులు జరుగుతున్నట్లు సమాచారం

## ప్రజల నడ్డివిరిచిన కేంద్ర బడ్జెట్

### బడా కార్పొరేట్ శక్తుల భరోసా ఇచ్చిన కేంద్ర బెడ్జెట్

**నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ శనివారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజలను వంచన చేసి బడా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉందని, ప్రజలకు ఆసరాగా లేని బడ్జెట్ ప్రవేశపెట్టారని దాని నిరసిస్తూ శనివారం నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలి వద్ద బడ్జెట్ పత్రాలను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం సహాయ కార్యదర్శి మూడు శోభన్‌నాయక్, సీఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి మాట్లాడుతూ 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదని కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లె వేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందని పునర్ సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి భూక్య సమ్మయ్య, జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, పుచ్చకాయల కృష్ణారెడ్డి, గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, శ్రీనివాస్‌రెడ్డి, బుర్రి అంజనేయులు, పిండి రాములు, నర్సింహారెడ్డి, సుధాకర్, ఎండి. ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఇప్ప సతీష్, సారయ్య, కార్తిక్, అనిల్, విలియం నెహ్రు, మల్లయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లు ప్రజలను మోసం చేసింది గుర్తుకులేదా

### -మండల వర్కింగ్ ప్రసిడెంట్ గట్టి కిరణ్

**నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలన చేసి ప్రజలను మోసం చేసింది ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి గుర్తుకు రావడం లేదా అని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టి కిరణ్ విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పది సంవత్సరాల పాలన కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిన అంశాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విస్మరించడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ అన్నారు.

శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు పోతుంటే ఓర్చుకోలేని పెద్ది సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో ఎన్ని డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించారో చెప్పాలని ఎంత మంది దళితులకు మూడు ఎకరాల భూమి ఇచ్చారు. ఎన్ని కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన ఘనత పెద్దిది కాదా అన్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాల అమలును చూసి ఓర్చుకోలేని మాజీ ఎమ్మెల్యే అర్థం లేని ప్రెస్‌మీట్‌లు పెట్టి విమర్శలు చేయడం తగదన్నారు. ఇప్పటికైనా సుదర్శన్‌రెడ్డి వాస్తవాలను గుర్తించి మాట్లాడాలని అన్నారు.

## ప్రమాదవశాత్తు గాయపడ్డ వ్యక్తి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి కారు అదుపుతప్పి చెట్టును డీకొట్ట గాయాలపాలైన సంఘటన శనివారం మండలంలో నెలకొంది. బాదితుడు తెలిపిన వివరాల ప్రకారం చెన్నారావుపేట నుండి తిమ్మరాయినిపాడు మార్గ మధ్యలో ఈరసరపు నరేష్ అనే వ్యక్తి కారు అదుపుతప్పి చెట్టును డీకొనడంతో కాలుకు, తలకు తీవ్రగాయాలు కాగా సమీపంలో ఉన్న వ్యక్తులు 108 ఫోన్ చేయగా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విద్యార్థులచే వెజిటేబుల్ డే నిర్వహణ



**బచ్చన్నపేట, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని శ్రీ రామకృష్ణ ఉన్నత విద్యాలయంలో నర్సరీ నుండి 2వ తరగతి వరకు గల విద్యార్థులచే వెజిటేబుల్‌డేను శనివారం కన్నుల పండుగగా నిర్వహించినట్లు పాఠశాల కరాస్పాండెంట్ కరికే ఊర్మిళ ప్రసాద్‌బాబు, ప్రిన్సిపాల్ నిమ్మ రాంరెడ్డి తెలియచేశారు. విద్యార్థులు కూడా కూరగాయల ఉపయోగలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు ముద్రకోల జ్యోతి, ఏళ్ళ స్వప్న, బొమ్మెన మయూరి, నీల శైలజ, పాతకోటి నికిత, గుడ్ల సౌజన్య, బత్తిని అనూష, గర్నపల్లి సుధారాణి, కటెం స్పందన, తల్లితండ్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## భూపరిహారం ఇప్పించాలని ఆర్డీవోకు వినతి


**రఘునాథపల్లి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :**

రఘునాథ్‌పల్లి మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన సుమారు ఐదుగురు రైతులకు చెందిన సుమారు 0.25గుంటలకు చొక్కారావ్ ఎత్తిపోతల పథకంకింద అశ్వరావుపల్లి రిజర్వాయర్ 6ఎల్ కెనాల్‌కు సంబంధించిన నష్టపరిహారం ఇంతవరకు రైతులకు ప్రభుత్వం నుండి అందకపోవడంతో పనులు ఆగిపోయాయి. దీంతో కెనాల్‌పనులు ఆగి అటు వైపు సుమారు 2వేల ఎకరాలకు సాగునీరు అందక ఇబ్బందిపడుతుంటే శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు ఆధ్వర్యంలో రైతులను ఆర్డీవో గోపిరామ్ వద్దకు తీసుకెళ్లి రైతులకు నష్టపరిహారం త్వరగా ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఇందుకు ఆర్‌డిఓ సానుకూలంగా స్పందించి దీనికి సంబంధించినటువంటి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసినితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు.

## రజక సంఘం నూతన కమిటి

***బచ్చన్నపేట, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :***

రజక సంఘం ఆధ్వర్యంలో రజకసంఘం నూతన కమిటీ, యూత్‌కమిటీని చిట్టి కమిటి ఏకగ్రీవంగాఎన్నికైనారు. రజకసంఘం అధ్యక్షుడిగా దేవరకొండ వెంకటయ్య, ప్రధానకార్యదర్శి పెనివెల్లి భాను చందర్, ఉపాధ్యక్షుడుగా మేడిచెలిమి రాజు, చిట్టి కమిటి వెనివెల్లి భాను చందర్, దేవరకొండ మహేష్, మేడిచెలిమి రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీసభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియచేశారు



## బీసీరాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయండి

***పాలకుర్తి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :***

వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్‌కాలేజీ గ్రౌండ్‌లో జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని జనగాం నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ ఇంచార్జ్ చిలువేరు లింగం కోరారు. తరతరాలనుండి అణచివేతకు గురవుతున్న బీసీ కులాల హక్కులు సాధించడానికి బీసీ కులస్తులు ఒక్కతాటిపై వచ్చి హక్కులు సాధించుకోవాలని కోరారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం 42రిజర్వేషన్ శాతంపెంచి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను సన్మానించిన పాక్స్ పాలకవర్గం

***రఘునాథపల్లి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :***

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గాఎన్నికైన మారుజోడు రాంబాబును శనివారం మండలంలోని కంచనపల్లి గ్రామంలోగల ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ పాలకవర్గం అంతా కలిసి కార్యాలయ ఆవరణలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కంచనపల్లి సొసైటీ చైర్మన్ చీమలపాటి రవీందర్, వైస్ చైర్మన్ మూడ్ ధర్మ, సొసైటీ డైరెక్టర్లు కావటి భాస్కర్‌యాదవ్, అయిత జయరాములు, గూడెల్లి మహేష్, చల్లా దామోదర్ రెడ్డి, ఇల్లందుల రవి, పసుల ఏలియా, ఇంచార్జ్ సీఈఓ ప్రశాంత్, లోనే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి కృషి

**జమ్మికుంట/హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ ప్రాంత జర్నలిస్టుల నివేషణ స్థలాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం సింగాపూర్ లో ఆయన మాట్లాడుతూ.... జర్నలిస్టుల ఇండ్ల సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితుల పక్షపాతిగా ఉండి దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రెండేళ్లు ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి దళిత బంధు నిధులు విడుదల చేయడానికి ఎందుకు ప్రయత్నించలేదని ప్రశ్నించారు. దళితుల భావోద్వేగాలను రెచ్చగొట్టి దళితులతో దళిత బంధు రాజకీయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్టు దళిత బంధు నిధుల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా లబ్ధిదారులకే నిధులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ కు దగ్గర అని చెప్పుకొని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో లేదని, ప్రభుత్వ పథకాలపై కౌశిక్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు.

## తాజా, మాజీ మున్సిపల్ చైర్మన్ కు ఘన సన్మానం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపల్ తాజా, మాజీ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు ఐదు సంవత్సరాల పదవి కాలం ఇటీవల ముగిసినందున అతనిని బిఆర్ఎస్ పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ టంగుటూరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 30 వార్డుల అధ్యక్షులు అతని స్వగృహంలో శనివారం పూలదండలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ టంగుటూరి రాజ్ కుమార్ తో పాటు వార్డు అధ్యక్షులు ఎల్కపెల్లి రాజేష్, కాటిపల్లి మధుసూదన్ రెడ్డి, బిట్ల శ్రీనివాస్, ఎండి. ఖాదీర్, మాణిక్యం, సాయి, బుర్ర సంపత్, రామస్వామి, జమీర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, అయిబు ఫస్యుద్దీన్, ముద్రగడ నవీన్ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాగపురి శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్, తిరుపతి, పంజాల వీరస్వామి, దీటి భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**-ఎస్సై రేఖ అశోక్**

*గణపురం ఫిబ్రవరి 01 ప్రభాతవార్త*




పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎస్సై రేఖ అశోక్ అన్నారు. తెలంగాణ, నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం దేసు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో తడినేలల పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై అవగాహన ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని ఇంటింటా మొక్కలు నాటండి చెట్లను పెంచండి ప్లాస్టిక్ వాడకం నిరోధించండి ఇందనం, విద్యుత్ వినియోగం తగ్గించండి కాలుష్యం నివారించండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు. అనంతరం చౌరస్తాలో ఉపాధ్యాయులు, విద్యార్థులంతా కలిసి మానవ హారంగా ఏర్పడి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా అనేక ఉపద్రవాలు వస్తున్నాయన్నారు. వాతావరణ సమతుల్యత దెబ్బతినడంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణాన్ని నాశనం చేయడం కారణంగా ఇటువంటి విపత్తులను చవిచూడాల్సి వస్తున్నదని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. హెచ్ఎం దేసు సతీష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి, నీరు, మంచి ప్రకృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, మొక్కల పెంపకాన్ని ఉద్యమంగా చేపట్టాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ అధ్యక్షురాలు వెంకట నర్సమ్మ, ఎంపీఏస్ హెచ్ఎం దూలం కుమారస్వామి, గ్రీన్ టీచర్ కుమారస్వామి, భరత్ కుమార్, శకీరాబేగం, రమేష్, శ్రీనివాస్, హేమలత, ముస్తాక్, సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజ్ చేయబడిన ఇసుక వేలంపాట

*గార్ల, ఫిబ్రవరి1 ప్రభాతవార్త:*

మండలంలోని రాంపురం గ్రామ సమీపంలో రెవిన్యూ అధికారులు, పోలీసుల సహకారంతో అక్రమంగా నిల్వచేసిన ఇసుకను పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. ఇట్టి సీజ్చేయబడిన 35ట్రాక్టర్ల ఇసుక సంబందించిన వేలం పాట శనివారం తహశీల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహశీల్దార్ కృష్ణవేణి వేలంపాట నిర్వహించారు. మండల సొసైటి వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్ 89,250 రూపాయలకు సీజ్ చేసిన ఇసుకను వేలం పాటలో దక్కించుకున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ పేరుతో 89,250 రూపాయల విలువగల డిడి తీసి తీసిన రసీదును సోమవారం లోగా తహశీల్దార్ కార్యాలయంలో అందజేయాలని ఇన్చార్జి తహశీల్దార్ కృష్ణవేణి సూచించారు.

## మధ్యతరగతి బడ్జెట్

**-డాక్టర్ తిరునహరి శేషు**

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :*



50.6లక్షల కోట్ల రూపాయలతో ది పవర్ ఆఫ్ రైజింగ్ మిడిల్ క్లాస్‌పేరుతో జీరో పావర్టీ లక్ష్యంగా ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ మధ్యతరగతి ప్రజలను సంతోషపెట్టే విధంగా ఉందని డాక్టర్ తిరునహరి శేషు అన్నారు. ఆదాయ పన్ను పరిమితులను పెంచడం స్లాబ్స్ మార్చటం స్ట్రీట్ వర్కర్స్‌కి క్రెడిట్ కార్డులు కోటి మంది గిగ్ కార్మికులకు ఆరోగ్య భీమా సదుపాయం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా సన్నా చిన్న కారు రైతులకు రుణ పరిమితి పెంపు చిన్న పరిశ్రమలకు క్రెడిట్ గ్యారెంటీ మధ్యతరగతిని సంతోషపెట్టే చర్యలే. రైతులకు పెట్టుబడి సహాయం పెంచకపోవటం వ్యవసాయ గ్రామీణ విద్య ఆరోగ్య రంగాలకు పెద్దగా కేటాయింపులు పెరగకపోవడం ఉపాధి హామీ పథకానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి నిధులు పెంచకపోవడం అసంతృప్తి కలిగించే అంశాలే. మరోకసారి కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రస్తావన లేకపోవటం విభజన చట్టంలో పొందుపరిచిన హామీలపై రాష్ట్ర ప్రతిపాదనలను కూడా పరిగణలోకి తీసుకోకపోవటం తెలంగాణ పై వివక్షత చూపినట్లుగానే భావించాలి. కేంద్ర బడ్జెట్ అద్భుతాలు లేని ఒక సాదాసీదా బడ్జెట్ గానే కనిపిస్తుంది.

## ప్రణాళికతోనే పరిశోధన ముందుకు వెళుతుంది

**-కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం**

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :*



సరైన సిద్ధాంత గ్రంథ ప్రణాళికతోనే పరిశోధన ముందుకు వెళ్తుంది" అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల డాక్టర్ ఎ.టి.బి.టి. ప్రసాద్ అధ్యక్షతన కళాశాలలో గతనెల 27నుంచి ఫిబ్రవరి 1ల మధ్య నిర్వహిస్తున్న పీహెచ్‌డీ పరిశోధకులకోర్స్ వర్క్ కార్యశాల ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసి పరిశోధకులను ఉద్దేశించి ప్రసంగించారు. పరిశోధనలో ప్రవేశం పొందినప్పటి నుంచి, సిద్ధాంత గ్రంథసమర్పణ మధ్య కాలాన్ని సరిగా విభజించుకోవాలని, ముఖ్యంగా డేటా సేకరణ, గ్రంథాలయాల నుంచి డిజిటల్ వేదికలనుంచి డేటా సేకరణ, ప్రాథమిక డేటాసేకరణ వంటి వాటిని దృష్టిలో ఉంచుకొని సమయం ఏర్పాటు చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య ఎన్. రామనాథకిషన్, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు, ఎన్.ఐ.టి వ్యాయమ విభాగ ఆచార్యులు ఆచార్య రవి కుమార్, ఆచార్య రమేష్ రెడ్డి, స్టాటిస్టిక్స్ విభాగ అధిపతి డాక్టర్ జే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య రామ్‌చంద్రంను శాలువా, జ్ఞాపిక, బొకేతో సన్మానించారు.

## వేతన జీవులకు, మధ్యతరగతి వర్గాలకు ఊరటనిచ్చే బడ్జెట్

**- ఆచార్య బి.సురేష్‌లాల్**

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :*



కేంద్రప్రభుత్వం 2025-26 ఆర్థికసంవత్సరానికి శనివారం రోజు లోకసభలో విత్తమంత్రి నిర్మల సీతారామన్ వేతన జీవులకు, మధ్యతరగతి వర్గాలవారికి ఊరటనిచ్చే బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని యూనివర్సిటీ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్ తెలిపారు. ఈ బడ్జెట్ ముఖ్యంగా వృద్ధిని పెంచడం, సమ్మిళిత వృద్ధిని సాధించడం, ప్రైవేట్ సెక్టార్ కు పెట్టుబడులు పెంచడం,మధ్య తరగతి వర్గాల వినియోగశక్తి పెంచేవిధంగా కృషిచేయడం, హౌస్‌హోల్డ్‌ను పెంచడంవంటి 5 లక్ష్యాల ఆధారంగా రూపకల్పన చేశారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు బ్రాడ్బ్యాండ్ సేవలు అందించడం వలన నాణ్యమైన విద్యనందించవచ్చునన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు పెద్దగా లేవన్నారు. బడ్జెట్లో వైద్యా రంగానికి 10శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా నాలుగు శాతం మాత్రమే కేటాయించడంవల్ల పేద మధ్యతరగతి వర్గాలకు వైద్యం భారమయ్యే అవకాశం ఉందన్నారు.

## రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రంకు గజమాలతో సన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయానికి నూతన రిజిస్ట్రార్గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంకు కేయూలో పనిచేస్తున్న మాదిగ పార్ట్ టైం, కాంట్రాక్ట్ అధ్యాపకులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ రామచంద్రం మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కలిగించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ యూనివర్సిటీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా పాటుపడతానని, ముఖ్యంగా టీచింగ్ సిబ్బంది యొక్క సమస్యలు పరిష్కరించడంలో తాను ముందుండి నడిపిస్తానని, చాలా బాధ్యతతో కూడిన పదవిని సమర్థవంతంగా నిర్వహించి యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తానని, ఇంత ఘన సన్మానాన్ని ఇచ్చిన నాజాతి అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు డా.డి.భిక్షపతి, డా.ఓ.రవీందర్, డా.సిహెచ్ జకుమార్ పార్ట్ టైం అధ్యాపకులు డా. మోహన్, డా.ఎ.రవీందర్, డా.ప్రవీణ్, డా.సతీష్, డా.సంజీవ్ డా.చందర్ మాణిక్యం, డా.ఎల్ల ప్రభాకర్ పాల్గొన్నారు.



## కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రంకు అభినందనలు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయానికి నూతన రిజిస్ట్రార్‌గా నియమితులైన ప్రొఫెసర్ వి.రామచంద్రంకు శనివారం కేయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘంనుంచి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్, డాక్టర్ ఆశీర్వాదం, డాక్టర్ మధుకర్ రావు, డాక్టర్ సదాశివ, డాక్టర్ సంగీత్ కుమార్, శశిధర్, డాక్టర్ సుజాత, డాక్టర్ సునీత, డాక్టర్ బ్లెస్సి ప్రియాంక, డాక్టర్ ఎం.లింగయ్య, డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, డాక్టర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**- కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రంకు శుభాకాంక్షలు..:**

కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా నియమితులైన ఆచార్య వి.రామచంద్రంకు కాంట్రాక్ట్ అధ్యాపకులు పుష్పగుచ్చమిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంట్రాక్ట్ అధ్యాపకులు డాక్టర్ దామెర భిక్షపతి డాక్టర్ కనకయ్య డాక్టర్ సాదురాజేష్, డాక్టర్ సాంబశివరావ్, డాక్టర్ ఓ.రవీందర్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ స్వామి డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ నాగయ్య, డాక్టర్ రమేష్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రార్ ప్రొ. రామచంద్రంకు గుమ్మడి అభినందనలు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయం నూతనరిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ వి.రామచంద్రంకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడినర్సయ్య పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బచ్చన్నపేట మండలం సాల్వాపూర్ అనే మారుమూల ప్రాంతంలో పేదదళిత కుటుంబంలో జన్మించి, చిన్నతనం నుండే ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని ఉన్నతవిద్యను అభ్యసించి ఈరోజు కాకతీయ విశ్వవిద్యాలయంకు రిజిస్ట్రార్ కావడంఅభినందనీయమని గుమ్మడి నర్సయ్య అన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏ.ఐ.యు.కె.ఎస్) రాష్ట్రసహాయ కార్యదర్శి చంద్రన్న, రాష్ట్ర నాయకులు జగ్గన్న, కేయూ పరిశోధక విద్యార్థి, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాలనరేష్, రాష్ట్రనాయకులు కావ్య, బాలు, అనూష, పృధ్వీరాజ్, వంశీ, సంగీత పవన్ కళ్యాణ్, సంగీత, గణేష్, శ్రీజ, జ్యోతి, సాధన, మానస, సాత్విక, చందన తదితరులు పాల్గొన్నారు.

## కేయూలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల ఆచార్యుల వయస్సు 60సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంచినందుకుగాను కేయు అధ్యాపకులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ ఆఫీస్ ఆవరణంలో పాలాభిషేకం చేశారు. క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ బి రమ డాక్టర్ సిహెచ్ రాజు ఇతర అధ్యాపకులు డాక్టర్ వెంకటయ్య, డాక్టర్ శాస్త్రి డాక్టర్ భారవి శర్మ, డాక్టర్ రాధిక, రాణి, డాక్టర్ సంకినేని వెంకటయ్య, డాక్టర్ రాజకుమార్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.




## మందకృష్ణకు పద్మశ్రీ ఎంపిక పట్ల హర్షం

భూపాలపల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ సాధన కోసం విశేషంగా పోరాటం సాగించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ ఎంతోమంది చిన్న పిల్లలకు గుండె జబ్బుల కోసం పోరాటం వృద్ధులు వితంతువులు పెన్షన్ పెంపు కోసం పోరాటం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పునరుద్ధరణ 30 సంవత్సరాలుగా అణగారిన వర్గాల ఆత్మగౌరవం పెంపొందించినందుకు ప్రజా వ్యవహారాలను చక్క దిద్దినందుకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చినందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఇండియా నేషనల్ గ్రహీత సింగరేణి సిల్వర్ జూబ్లీ అవార్డు గ్రహీత సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బత్తుల వెంకటేశ్వర్లు మందకృష్ణ మాదిగకు అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు

చిట్యాల ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మహమ్మద్ మునీర్ పాషా అనారోగ్యంతో మృతి చెందగా వారి మృత దేహానికి నివాళులర్పించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది తన కుటుంబ సభ్యులకు పార్టీ అండదండలు ఉంటాయని వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ మండల యూత్ అధ్యక్షులు తౌటం నవీన్ టౌన్ మాజీ అధ్యక్షులు పాండురాల వీరస్వామి మాజీ ఎంపిటిసి పిట్ట సురేష్ ఆరేపల్లి సమ్మయ్య పెరుమల రవీందర్ గౌడ్ తాటిపల్లి శ్రీనివాస్ ఎలేటి రాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

చిట్యాల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :

పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ మండల శాఖ అధ్యక్షుడు ఈగ కోటేశ్వర్ ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కటుకూరి నరేందర్ హాజరై శ్రీ భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పద్మశాలి కులస్తులంతా హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కేంద్రంలో నీ సివిల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్, కోశాధికారి సామల రాజేందర్, కార్యవర్గ సభ్యులు క్యాతం మార్కండేయ, వెల్దండి సత్యనారాయణ, కందుల రమేష్, చింతకింది దశరథం, లకు మ్ చంద్రమౌళి, చిప్ప విశ్వనాథం, మండల నాయకులు పాల్గొన్నారు.



## లక్ష డబ్బులు, వేల గొంతుకలు సభను జయప్రదం చేయాలి

### సినిగే రచయిత మిట్టపల్లి సురేందర్.

చిట్యాల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :



ఎస్సీల వర్గీకరణను చేపట్టి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఈనెల 7న తలపెట్టనున్న లక్ష డబ్బులు, వేల గొంతుకలు సభకు మాదిగలు అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని నంది అవార్డు గ్రహీత , సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో పుల్ల ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సంజీవరావు, ఆల్ ఇండియా యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డబ్బులను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా మిట్టపల్లి సురేందర్ హాజరై మాట్లాడారు. దశాబ్దాల కాలంగా ఎస్సీల వర్గీకరణ చేయకపోవడం వల్ల మాదిగలు రిజర్వేషన్ల పరంగా తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. కోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరిచే విధంగా వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ లక్ష డబ్బులు, వేల గొంతుకల నినాదంతో నినదించనున్నారని చెప్పారు. ఈ నిరసన కార్యక్రమానికి రాష్ట్రంలోని మాదిగలంతా డప్పులు భుజాన వేసుకుని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పుల్ల కొమురయ్య, కాకతీయ యూనివర్సిటీ స్కాలర్ పుల్ల కుమార్, పుల్ల శోభన్ కుమార్, వర్షిత్, సతీష్ కుమార్, మల్లయ్య, రవి, శైలేందర్, హైకోర్టు అడ్వకేట్ ఎంవి గుణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పుట్ట బిక్షపతి, నేరెళ్ల ఓదెలు, ఏ బి ఎస్ ఎఫ్ అధ్యక్షుడు గోల్కొండ సురేష్, నాయకులు రమేష్, శంకర్ , మున్నూరు కాపు సంఘం కరీంనగర్ జిల్లా నాయకులు ఆడవాల తిరుపతి పటేల్, నాయకులు గుర్రపు రాజేందర్, రాజమౌళి డప్పు కళాకారులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

### బీహార్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కొరకే కేంద్ర బడ్జెట్

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, ఫిబ్రవరి 01, ప్రభాత వార్త



పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, బీజేపీ బీహార్ లో ఎన్నికల కోసమే బడ్జెట్ కేటాయింపులు చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎద్దేవా చేశారు. ఈరోజు సాయంత్రం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. తెలుగు మహిళ అయిన నిర్మలా సీతారామన్ కేంద్రంలో వరుసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశ పెట్టిందని, తెలుగు వారి కోడలు అయి ఉండి కూడా నిర్మలమ్మ తెలంగాణపై ప్రేమ చూపలేదని అన్నారు. తెలంగాణకు ఎన్నికల సమయంలో ప్రధాని, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ముఖ్యంగా రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టు జాతీయ హోదా, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఉన్నదని బీజేపీ వివక్ష చూపడం సరికాదన్నారు.

## మైనారిటీ పాఠశాలలో టీచర్ పోస్టుల ఖాళీల భర్తీకి దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్ , ఫిబ్రవరి 01, ప్రభాత వార్త:

తెలంగాణ మైనారిటీస్ గురుకుల పాఠశాల మరియు తెలంగాణ మైనారిటీస్ గురుకుల పాఠశాల మరియు కళాశాల లో ఖాళీగా ఉన్న ఎమ్మెస్సీ బిఇడి టీచింగ్ పోస్టులు భర్తీ చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించు తేదీ 02022025 నుండి తేది 05022025 వరకు స్వీకరించబడును. అర్హత కలిగిన అభ్యర్థుల డెమో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ సొసైటీ హైదరాబాద్ నందు నిర్వహించబడును. ఖాళీగా ఉన్న పోస్టుల వివరములు మరియు అర్హతలు తెలుపడం జరిగింది.అభ్యర్థులు దరఖాస్తులు 02022025 నుండి 05 022025 వరకు మైనార్టీ గురుకుల పాఠశాల కళాశాల, పాత కలెక్టరేట్, మంజూరునగర్, భూపాలపల్లి, జయశంకర్ భూపాలపల్లి నందు బయోడేటా తో పాటు విద్యా అర్హత నకలు కాపీలు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 04 గంటల వరకు సమర్పించవలెను. ఇతర వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నందు సంప్రదించగలరని జిల్లా మైనార్టీ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతుల ప్రధానం

మహాముత్తారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ మహాముత్తారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోశనివారం నిర్వహించినట్లు టాలెంట్ టెస్ట్ మండల కన్వీనర్ అజ్మీర మంజుల రవీందర్ తెలిపారు. టాలెంట్ టెస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ దండు శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సైన్స్ పట్ల ప్రజలకు, విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని, తద్వారా మూఢనమ్మకాలకు స్వస్తి పలికేటువంటి అవకాశం ఉంటుందని ఆయన కోరారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని తద్వారా అనేక అంశాల పట్ల విజ్ఞానం పెంపొందుతుందని, అందులో భాగంగానే పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు. టాలెంట్ టెస్ట్ లో భాగంగా, సాహితీ, అభిషేక్, శంకర్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నట్లు టాలెంట్ టెస్ట్ మండల కన్వీనర్ మంజుల తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వచ్చిన విద్యార్థులకు జిల్లాస్థాయిలో పోటీలు ఆన్ లైన్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు( కాంప్లెక్స్) లావుడియా ప్రకాష్, మీనాజీపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు బోడ సుమలత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు దేవ్ సింగ్, రామ్ సింగ్, ఆదర్శ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ షరీఫ్, అనిల్, శిరీష, జయ మధుకర్ రావు, రఘుపతి రెడ్డి, రజని పాల్గొన్నారు.

## ఇసుక క్వారీల వసూళ్లకు పీఓనే బాధ్యుడు..!

### క్వాంటా ఎక్కకుండా పోతున్న లారీలు

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ

మహాదేవపూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో నడుస్తున్న ఇసుక క్వారీలు ఇష్టం వచ్చిన రీతిన వసూలు చేసిన పిఓ మాత్రం చోద్యం చూస్తు ప్రోత్సహిస్తూ సొమ్ము చేస్తూ ఇక్కడి సహజ వనరులు దోచుకుంటున్నారని ఎంఆర్ పీయస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు. ఇలాంటి వసూల్లాకు పాల్పడుతున్న క్వారీ యజమానులపై చర్యలు తీసుకోవాలన్నారు. పలు మార్లు రాత రూపకం లో ఇచ్చిన కూడా స్పందించడం లేదంటే పిఓ పాత్ర ఉన్నట్లే అనీ, వనరులను దోచుకుంటూ ఇష్ట రీతిన వ్యవహరిస్తున్న తీరుపై ఉన్నత అధికారులు స్పందించి బకెట్ దందా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధిక వసూళ్లకు పులిస్టాప్ పెట్టాలని కోరారు. పిఓ శ్రీరాములు కలవడానికి పలు మార్లు వచ్చినా వుండక పోవడం తో ఆఫీసు తలుపుకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఎప్పుడు వచ్చిన సార్ సైట్ లో వున్నారని సిబ్బంది చెప్పున్నారే తప్పా ఏ క్వారీ సైట్ లో వుంటున్నడననేది చెప్పడం లేదని, తనిఖీల్లోకి వెళ్తున్న పీఓకి అక్రమ వసూళ్లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇకనైనా ఈ దందాకు స్వస్తి చెప్పాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షులు జిల్లా నాగరాజు, యువసేన మండల అధ్యక్షులు రవితేజ, సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య, కాళేశ్వరం గ్రామ మాజీ అధ్యక్షులు చకినారపు గణపతి, కళాకారుడు మంచినీళ్ల మధు,తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ "ప్రాక్టికల్ "పరీక్షల్లో ప్రైవేటు కాలేజీ యాజమాన్యాల ఆధిపత్యం షురూ

**విద్యార్థుల నుండి ప్రాక్టికల్ పరీక్షల పేరిట అదనపు ఫీజుల వసూళ్లు .**

**కాలేజీలో ఇంకా ఏర్పాటు కాని సీసీ కెమెరాలు .**

**ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి సీసీ కెమెరాలు ,ప్రయోగశాలలు ఏర్పాటు చేయని కాలేజీల గుర్తింపు రద్దు చేయాలి**

.. *ప్రభాతవార్త సుబేదారి:*

ఫిబ్రవరి 3వ తేదీ నుండి అనగా సోమవారం నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్మీడియట్ బోర్డ్ సన్నద్ధమవుతుంది ఈ నిర్వాహలలో భాగంగా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది కానీ ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు దీనికి భిన్నంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయకుండా పూర్తిస్థాయి ప్రయోగశాలలు లేకుండా తాత్కాలికంగా ఏర్పాటు చేయబడిన ప్రయోగశాలల ద్వారా ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి ఈ ప్రయోగ పరీక్షలను తూతూ మంత్రంగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించాలని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు ప్రయత్నిస్తున్నాయి ఈ ప్రయత్నంలో భాగంగా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులను ప్రాక్టికల్ పరీక్షల అధికారులను ప్రసన్నం చేసే పనిలో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు ప్రయత్నిస్తున్నాయి దాంతోపాటు ఈ పరీక్షల నిర్వహణలో భాగంగా విద్యార్థుల నుండి ప్రాక్టికల్ పరీక్షల పేరిట అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద మధ్యతరగతి విద్యార్థులు ఈ ఫీజులు చెల్లించలేని పరిస్థితిలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు ఇప్పటికైనా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు ప్రైవేట్ కాలేజీలో యాజమాన్యాలపై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థులు వారి తల్లిదండ్రులపై భారాన్ని తగ్గించాల్సిందిగా ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నారు



## కెరియర్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ పై ముగిసిన రెండు రోజుల శిక్ష!

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) ఫిబ్రవరి1 :*

ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ పై కౌమారదశలో విద్యార్థులకు సరైన మార్గ నిర్దేశం చేసి వారి ఒత్తిడిని తగ్గించేందుకు, రాబోయే పరీక్షల్లో మెరుగైన ప్రతిభ కనబరిచేలా చూడటానికి హనుమకొండ జిల్లాలోని అన్ని హైస్కూల్లో గల ఎంపిక చేయబడిన ఒక్కొక్క ఉపాధ్యాయునికి గత గురు, శుక్ర వారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్, హనుమకొండలో నిర్వహిస్తున్న శిక్షణ నిన్న ముగిసింది..ముగింపు సమావేశానికి హాజరైన జిల్లా గుణాత్మక విద్య సమన్వయకులు ఏ. శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఈ శిక్షణను ఉపయోగించుకొని, విద్యార్థులు తోటి ఉపాధ్యాయులు లబ్ధి పొందేలా చూడాలని తెలిపారు. కౌమార దశలో విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడి లను వాటికి పరిష్కారాలను కౌన్సిలింగ్ యొక్క ఆవశ్యకత మొదలుకొని ఆత్మహత్య ప్రయత్నాలను ముందుగానే గుర్తించి నిరోధించేందుకు ఈ శిక్షణను ఉపయోగించు కోవాలని ఆయన తెలిపారు. ఈ శిక్షణలో విద్యార్థులు చదివే పద్ధతులు, పరీక్షల భయం పోగొట్టి మంచి మార్కులు సాధించడానికి తోడ్పడే పద్ధతులను వివరించారు. ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ జగదీష్ బాబు మరియు ప్రముఖ సైకాలజిస్ట్ మరియు కౌన్సిలర్ శివప్రసాదులు అతిథి ఉపన్యాసాలను ఇచ్చారు. ముఖ్యంగా పాఠశాల దశలో నేటి విద్యార్థులు టీనేజర్స్ ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు? వాటిని ఎలా గుర్తించాలి? అవి మానసిక రుగ్మతలుగా, బలహీనతలుగా మారకుండా చూడడానికి ఉపాధ్యాయులు ఏ విధమైన పాత్ర పోషించాలి అనే అంశాలపై సైకాలజిస్టులు వారి యొక్క సూచనలు ఇచ్చారు. ఉపాధ్యాయులకు అనేక విషయాలను తెలియచేశారు. ఆందోళన, కోంగుబాటు , ఏకాగ్రత సమస్యలు , స్వయంహాని, ఆత్మహత్యల ధోరణుల గురించి, అనవసరమైన ఒత్తిడిల గురించి, లైంగిక పరమైన వేధింపుల గురించి, విద్యార్థుల హక్కుల గురించి, వారు బాగా చదవడానికి అవసరమయ్యే విధానాల గురించి తెలియజేశారు. సమగ్ర శిక్ష, ఎస్ సి ఆర్ టి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణకు రిసోర్స్ పర్సన్లుగా . శ్రీనివాస్ , అయిత శ్రీనివాస్, కృష్ణమూర్తి , సునీత రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిఎల్ఎంటి రఘు, 143 పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమము స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు.



## బీసి రాజకీయ యుద్ధబేరిని విజయవంతం చేద్దాం...

**తెలంగాణ బీసి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్న**

*ప్రభాతవార్త సుబేదారి:*

బీసి లకు రాజ్యాధికారమే ధ్యేయంగా నేడు ఓరుగల్లు గడ్డపై జరుగుతున్న బిసి ల రాజకీయ యుద్ధభేరి భారీ బహిరంగ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్న బిసి కులాలకు పిలుపునిచ్చారు. శనివారం హన్మకొండ హరిత కాకతీయలో ఐక్య వేదిక నాయకులతో కలిసి మాట్లాడుతూ తెలంగాణా బడుగు బలహీన వర్గాల గొంతుకు తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సభకు గ్రామస్థాయి నుండి స్పందన వస్తుందని అన్నారు. గత పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర సమితి పాలనలో బీఆర్ఎస్ బిసి లను వంచించిందని నేడు అధికారంలో వున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెసు మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని, కామారెడ్డి బిసి డిక్లరేషన్ ను అమలు చేయాలని అంజన్న కోరారు. స్థానిక ఎన్నికలల్లో బిసి లను 42 శాతం రిజర్వేషను కల్పించిందని, ఈడబ్ల్యుఎస్ ను రద్దు చేయాలని అంజన్న డిమాండ్ చేశారు. రాబోయే2028 ఎన్నికలల్లో తెలంగాణలో "మేమెంతో మాకంత" అనే నినాదంతో పోరాడి తెలంగాణ బిసి ముఖ్యమంత్రిని చేయుటకు అన్ని వర్గాలు పార్టీలకతీతంగా పోరాడాలని అంజన్న అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ప్రత్యేకాధికారి నాయకులు సిద్దిరాజా యాదవ్, పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు గోదాసి చిన్న రాజు, సుమన్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.






## బలమైన బి.సి గొంతులకు మద్దతుగా నిలవాలి

**రాజ్యాధికారంతోనే దుర్మార్గ చట్టాలను అడ్డుకోవాలి**

**సైకిల్ యాత్ర విరామ సభలో పలువురు బి.సి నాయకులు**

*ఫిబ్రవరి 1, ప్రభాతవార్త బాలసముద్రం :*

బి.సి ల విముక్తి కోసం త్యాగాలు చేసే బలమైన గొంతులకు బి.సి సమాజం అండగా నిలవాలని, సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా దక్కాలంటే రాజ్యాధికారంతోనే సాధ్యమని బి.సి రైటర్స్ వింగ్ చైర్మన్ చింతం ప్రవీణ్ కుమార్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల సాధనతో పాటు కామారెడ్డి డిక్లరేషన్ అమలు డిమాండ్ చేస్తూ గత 14 రోజులుగా కొనసాగుతున్న బి.సి ఆజాధి సైకిల్ యాత్ర విరామ సభకు వారు హాజరై మాట్లాడారు. జనవరి 19 న జనగామ జిల్లా ఖిలాశపూర్ లో ప్రారంభమైన బి.సి సైకిల్ యాత్ర శనివారం వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ కోటలో విరామం ప్రకటించారు. సైకిల్ యాత్రకు నాయకత్వం వహిస్తున్న బి.సి ఉద్యమకారులు బత్తుల సిద్దేశ్వర్లు, చాపర్తి కుమార్ లు మాట్లాడుతూ బృందం చట్టసభల్లో బి.సి రిజర్వేషన్ల కోసం గత పార్లమెంటు ఎన్నికల ముందు 400 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ఖిలాశాపూర్ లో విరామం ప్రకటించామని, అక్కడ నుండి ప్రారంభమైన సైకిల్ యాత్ర చారిత్రక ఖిలా వరంగల్ కోటలో విరామం ప్రకటించామని అన్నారు. గతంలో స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కోసం ఆమరణ నిరహార దీక్ష చేసామని, బి.సి. ఉద్యమానికి ఊపిరిలాగ నిలుస్తున్న బలమైన గొంతులకు బి.సి లు మద్దతుగా నిలవాల్సిన బాధ్యత వుందని అన్నారు. ఒకనాడు బహుజన రాజ్యం కోసం కాన్షిరాం, మారోజు వీరన్నలు బలమైన గొంతులుగా ఉన్నారని, ప్రస్తుతం తెలంగాణలో బి.సి ల తరుపున బలమైన గొంతుగా ముందుకు వస్తున్న తీన్మార్ మల్లన్నకు బి.సి సమాజం అండగా నిలవాలని అన్నారు. ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బహుజన సమాజానికి తీరని అన్యాయం జరుగుతుందని, ఇ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను తీసుకొచ్చిన బిజెపి ప్రభుత్వాన్ని, అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం స్థానిక సంస్థల్లో బి.సి లు ఎక్కువ సీట్లు గెలిచేందుకు హనుమకొండ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 2 న జరుగు బి.సి రాజకీయ యుద్ధ బేరిలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. సైకిల్ యాత్రలో పాల్గొన్న పర్వత సతీష్, కొంగర నరహరి, కె విజయ్ కుమార్, బత్తుల రాంనర్సయ్య, చింతలగారి వెంకటస్వామి, గుంటుక నవ్య, కోట్ల వాసుదేవ్, పిట్టల వెంకటేష్, గునిగంటి విష్ణువర్ధన్, కౌటం రవికుమార్, తదండ్ల రంజిత్, బరుబట్ల రవి, కొయ్యాడ రాజేష్, చెరుపల్లి సునీల్, తొడేటి సుధాకర్, సన్నగల్ల జహంగీర్ లకు మెమొంటోలు ఇచ్చి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా బి.సి జాక్ చైర్మన్ సూరం రవీందర్, బి.సి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కొంగ వీరాస్వామి, గీసుగొండ మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భీమగాని సౌజన్య, బి.సి ఐక్య సంఘర్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఏదునూరి రాజమోలి, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, తీన్మార్ మల్లన్న టీం నాయకులు మాధం నరేష్, బి.సి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ బుసిగొండ ఓంకార్, వివిధ సంఘాల నాయకులు చిలువేరు రాంచందర్, సూరం నిరంజన్, సింగారపు అరుణ, డాక్టర్ కొనతం కృష్ణ, పెండల సంపత్, జంగిలి శ్రీనివాస్, పరుషరాములు, అవ్వారు వేణు, రాజ్ కుమార్, తుమ్మ తిరుపతి, సాగర్ల శ్రీనివాస్, పుప్పాల రాజు, బొలుగొడ్డు శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## ఆలయ చైర్మన్ ను సన్మానించిన పెయింటర్స్

*పరకాల ఫిబ్రవరి 1 (ప్రభాత వార్త )*

పరకాల పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావును పెయింటర్స్ సన్మానించారు. శనివారం పట్టణంలోని త్రివర్ణ పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ రబ్బాని అధ్యక్షతన ఆర్ ఆర్ గార్డెన్ లో ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన రాజేశ్వరరావును సన్మానించారు. ఆలయ చైర్మన్ గా రెండవసారి రాజేశ్వరరావు పదవి బాధ్యతలను చేపట్టడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మహోన్నత పదవులను అధిరోహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షుడు శేఖర్, కోశాధికారి బొచ్చు నాగరాజు, సహాయ కార్యదర్శి కొర్నెల్, సభ్యులు మహేష్, సుమన్, ఐలయ్య,కుమార్, మొగిలి, రవి, రాజు, గోపాల్, సంపత్, రమేష్, శ్యాంబాబు, రవి, ప్రశాంత్, రాజు, చంటి తదితరులు పాల్గొన్నారు

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి
.ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ.
ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా
సమీక్షించిన సీఈఓ.





**ములుగు, ఫిబ్రవరి I, ప్రభాతవార్త :** శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ ,నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొల గించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసన మండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగు తుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధ నలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్, నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందా లు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, ములుగు జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 09 మండలాల పరిధిలో 625 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, ఎలక్షన్ సెల్ పర్యవేక్షకులు సలీమ్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మేకల మహేందర్, బానోత్ స్వామి దాస్



**ములుగు, ఫిబ్రవరి I, ప్రభాతవార్త :** ఈరోజున ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండలం లోని నర్సాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్. పి. హెచ్. ఎస్.) లో చైల్డ్ ఫ్రెండ్లి లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీం లో బాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ,మోటర్ వెహికిల్ చట్టం గురించి,విద్యాహక్కు చట్టం గురించి ,బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి ,బాలకర్మికుల చట్టాల గురించి మరియు ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజకుమార్ ప్రధానోపాధ్యాయురాలు టీ. మంజుల, ఏళ్ల మధు సుదన్ వి. సాంబయ్య, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ..అక్రమ నిర్మాణాలపై చర్యలేవి..?

గోండ్వానా సంక్షేమ పరిషత్

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త** ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలకు పంచాయితీ అధికారులు ఎలా అనుమతులు ఇస్తారని జిఎస్పీ ఆరోపిస్తుంది.వెంకటాపురం మండల కేంద్రం కొమరం భీమ్ యందు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో జిఎస్పీ నాయకులు మాట్లాడారు. సర్వే నెంబర్ 28లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న రెవిన్యూ, పంచాయితీ అధికారుల చర్యలు లేవన్నారు.వెంకటాపురం మండలంలో పంచాయితీ రాజ్ చట్టం,పెసా చట్టం అమలుకు నోచుకోవడం లేదన్నారు. మండలంలో ఇసుక ,గ్రావెల్ దందాలో రెవిన్యూ అధికారుల హస్తం ఉందని నాయకులు ఆరోపిస్తున్నారు.అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు.ఏజెన్సీ లో అక్రమ నిర్మాణాల పై ప్రాజెక్టు అధికారి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఏజెన్సీ చట్టాలు అమలు చేయని అధికారుల పై చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రకటనలో కోరారు.ఈ కార్య క్రమంలో జిఎస్పీ నాయకులు కణితి వెంకట కృష్ణ,రేగా గణేష్, వీరస్వామి,రమేష్,రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో ములుగు పోలీసుల పతకాల పంట

పోలీస్ క్రీడాకారులను అభినందించిన
ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్.

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,** కరీంనగర్ జిల్లా కేంద్రంలో



జరుగుతున్న మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో ములుగు జిల్లా పోలీసులు పథకాల పంట పండించారు.మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో ములుగు జిల్లా పోలీసులు9 విభాగాల్లో 12 మంది క్రీడాకారులు ఏకంగా 12 పతకాలను సాధించి రికార్డు సృష్టించారు. ఇందులో రెండు బంగారు పతకాలతో పాటు మూడు రజతం, నాలుగు కాంస్యం పతకాలను గెలుచుకున్నారు. 1) 400 మీ. రన్నింగ్(మహిళ) విభాగంలో సరస్వతి బంగారు పతకం, 2) 4..400 మీ. రన్నింగ్ (మహిళ) విభాగం లో అనూష, పూజ లు బంగారు పతకాలు గెలిచారు. 3) రెజ్లింగ్(గ్రీకో రోమన్) విభాగంలో ఆర్ఎస్ఐ రాకేష్ వెండి పతకం, 4) బాస్కెట్ బాల్ విభాగంలో హరీష్ వెండి పతకం, 5) బ్యాడ్మింటన (మిక్స్డ డబుల్స్) విభాగంలో అనిల్ అనూష వెండి పతకం గెలుచు కున్నారు 6) కరాటే విభాగంలో ఆర్ ఐ సంతోష్ కాంస్య పతకం, 7)రెజ్లింగ్ (గ్రీకో రోమన్ ) విభాగంలో ఆర్ఎస్ఐ అశోక్ కాంస్య పతకం, 8) బ్యాడ్మింటన్ (సింగిల్స్) విభాగంలో పిసి అనిల్ కాంస్య పతకం, 9) రెజ్లింగ్ (ఫ్రీ స్టైల్) విభాగంలో ఏ ఆర్ హెచ్ సి అమిత్ కుమార్ సింగ్ కాంస్య పతకం 10) బాక్సింగ్ విభాగంలో పిసి వినోద్ కాంస్య పతకం 11) జూడో విభాగంలో ఏ ఆర్ హెచ్ సి అమిత్ కుమార్ సింగ్ కాంస్య పతకం 12) జూడో విభాగంలో నాగరాజు కాంస్య పతకం లను గెలుచుకొని, రాష్ట్ర పోలీసు పతకాల జాబితాలో కాలేశ్వరం జోన్ ని మూడో స్థానంలో నిలిపి చరిత్ర సృష్టించారు.పతకాలను గెలిచిన 12 మంది పోలీస్ క్రీడాకారులకు ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ అభినందనలు తెలిపారు.

## విద్యార్థికి అభినందనలు తెలిపిన జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు జి పాణిని



**ములుగు, ఫిబ్రవరి I, ప్రభాతవార్త :** జనవరి 21 నుండి 25 వరకు పుదుచ్చేరిలో జరిగిన దక్షిణ భారత సైన్స్ ఫెయిర్ లో పాల్గొని ప్రతిభ కనబరిచి స్పెషల్ ప్రైస్ విజేతగా నిలిచినటువంటి సాధన హై స్కూల్ విద్యార్థినిలు లక్ష్మీప్రసన్న, గౌతమి మరియు వారి గైడ్ టీచర్ బండారు ప్రణీత్ ని ఈరోజు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని గారు అభి నందించడం జరిగింది. అన్ని పాఠశాలల్లో విద్యార్థులను సైన్స్ కార్యక్రమాల పట్ల ఉత్సాహంగా పాల్గొనేలా ప్రధాన ఉపాధ్యాయులు మరియు సైన్స్ టీచర్లు ప్రోత్సహించాలని, విద్యార్థులలో నూతన ఆవిష్కరణలపై మక్కువను పెంచేందుకు కృషి చేయాలని డిఇఓ గారు అన్నారు. ఈ సందర్భంగా పాండిచ్చేరిలో ములుగు జిల్లా తరఫున సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో ఎన్విరాన్మెంటల్ సైన్స్ విభాగంలో న్యాచురల్ ఫామింగ్ థీమ్ ద్వారా పాల్గొని ప్రతిభ కనబరిచినందుకు గాను విద్యార్థినిలకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని నూతన ఆవిష్కరణలను రూపొందించాలని విద్యార్థినిలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి పాల్గొన్నారు.

# మినికి ముందస్తు తాగునీళ్లు

**భక్తుల దాహం తీరుస్తున్న ఆర్ డబ్ల్యూ ఎస్ పనులు,**
**జాతర పరిసరాల్లో ముమ్మ రంగా సాగుతున్నపనులు,**
**అధికారులు నిరంతర కృషితో ముందస్తుగ పనులుపూర్తి..**
**అనుకున్న విధంగానే ఆర్ డబ్ల్యూ ఎస్ పనులు..**




**తాడ్వాయి ప్రభాతవార్త (ఫిబ్రవరి01)** మినిజాతరకు వచ్చేభక్కులకు తాగునీటిని అందిస్తున్నారు. వేలాదిగభక్తులు తరలి వస్తున్నారు.భక్తులరద్దీని దృష్టిలో పెట్టుకుని ఆర్ డబ్ల్యూ ,ఎస్ అధికారుల బృందం ప్రతిపాదనల ప్రకారంగా మేడారం ఏరియాలో పర్యటించారు. జాతరపరిసరాలను ఎనిమిది సెక్టారులుగా పనులు చేపట్టారు. ఏరియాల వారిగా మినివాటర్ ట్యాంకులు, చేతి పంపులు బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్, నల్లాలు అమర్చినారు. ఇంగ్లీష్ మిడియం, ఆర్టీసి వై జంక్షన్, రెడ్డిగూడెం వైపున పది, చిలకలగుట్ట వైపున మరొక పది జంపన్న ఏరియాలో పన్నెండు, చింతల్ క్రాస్ నఅయిది. ఈవిదంగా పనులు పూర్తిచేశారు. నీటిసరఫరా అవుతుంది. ఆశాఖపై అధికారులు మాణిక్యరావు ,వెంకట సతీష్, ఏ ఈ నవీన్ కుమార్ పనులను తనిఖీచేశారు. భక్తులు బాగారద్దీ ఉన్నఏరియాల్లో తాగునీళ్లపనులు అందు బాటులోకి రావడం హర్షింఛ తగిన విషయమని, అధికారులు కృషితోనె ముందుగా తాగునీళ్ల సౌకర్యం అందు బాటులోకి వచ్చిందంటున్నారు .మినిజాతర ఇంకా10 రోజులె మిగిలింది. గతంలోకూడ మినిజాతరకు ముందుగానె పనులుపూర్తి చేసి అందరిప్రశంసలు పొందారు. ఈసారికూడ తాగునీళ్ల అందు బాటులోకి రావని అద్దైర్యపడ్డారు. వేసవిరాక ముందుగానే ఎండల తీవ్రత బాగా ముదిరాయి.భక్తులు ఏ ఏరియాలో దిగినా అక్కడ చేతి పంపునో,నల్లనో ట్యాప్ నొ అందు బాటులో ఉండేవిధంగా తాగునీళ్ల పనులు చేపట్టారు.జాతరసమీక్షలో టచెప్పిన విధంగా ప్రణాళికా ప్రకారంగాపనులు చకచకా చేయించారు.ఇప్పుటికె ఆదివారం దేవతల దర్శించు కునేందుకు మేడారం లక్షకు పైగాపోరుగు రాష్టాలనుంచి చేరుకున్నారు..విడిదిగృహలు. చెట్లకింద గద్దెల పక్కన చెట్లకింద దిగారు. వీళ్లకు నల్లాలు, చేతిపంపుల నీళ్ల సౌకర్యంగా ఉంచారు.

ఏటూరునాగారం వార్త

# ఎట్టకేలకు జంపన్న వాగులో స్నానాల పనులు

**ప్రారంభ మైనబావుల పూడిక పనులు,**
**ఒకవైపునె నల్లాల పనులు ప్రారంభం**
**జాతర వరకు ఆచసణలోకి జంపన్నవాగులో స్నానాలు**



**తాడ్వాయి ప్రభాతవార్త(ఫిబ్రవరి01)** మినిజాతర సమీపిస్తుంది భక్తులు పుణ్యాస్నానాలు చేసెందుకు జంపన్నవాగులో నల్లాలను ఏర్పాట్లు చేస్తున్నారు. వాగులోని బావుల్లో పూడిగ తీసెపనులు చేపట్టారు. యుద ్ప్రాతిపదిక జంపన్నవాగులో పనులు చేస్తున్నారు. మైనర్ ఇరిగేషన్ శాఖ ఈ ఈ , డి ఇ లుపనులను స్తానిక కాంట్రాక్టర్ల కు అప్పగించారు. పనులు చేపట్టిన వ్యక్తులు శనివారం ప్రారంభించారు. వాగలోని మెట్లపై నల్లాలను అమర్చుతున్నారు. అంతె కాకుండా వాగులోని బావుల్లో పూడిక పనులు కూడ చేస్తున్నారు. ఈబావులలోని నీటినీ మోటర్ల ద్వారా పైపులు వేసి నల్లాలకు సరఫరా చేసేందుకు ఈపనులు దోహద పడతాయి వాగులో ఊటబావులు పందొమ్మిది ఉన్నాయి. ఈబావులకు మోటర్లద్వార నీటినీ పంపిస్తారు. దేవతలహుండీల దర్శ నానికి సుమారుగ 50 లక్షల మందివస్తారని అంచనఉంది. గతంలోకంటె ఈసారి పెరగ వచ్చని అంటున్నారు. వాగుపొడవున కిలోమిటర్ దాకఉన్న ఈబావులు యుద్దప్రాతిపదికన పనులుచేస్తున్నారు. ఈనెల 3 న మంత్రి మేడారం వస్తున్నారు. ఈలోపల పనులు పూర్తి కావాలనికలెక్టర్ ఆదేశించారు. సమయం అతి తక్కువగా ఉన్నది. ఈలోపల నల్లాలు, బావులపనులు పూర్తి చేయాలనె ఉద్దేశ్యంతొ పనులు నడుస్తున్నాయి.కాంట్రాక్టర్ కూడపనులను తొందరగా చేయడం విశేషంగ ఉంది. మినిజాతర పండుగ ఈనెల 12 ప్రారంబం కానుంది. నేడు ఆదివారం భక్తులు గత ఆదివారం కంటెపెరిగె అవకాశం ఉంది.

# మండల టాఫర్లుగ కాటాపురం హైస్కూల్ విద్యార్థులు

**ప్రతిభ పోటిల్లొ ఘనకీర్తి చాటిన వైనం**



**తాడ్వాయి ప్రభాతవార్త (ఫిబ్రవరి01)** మండలంలో అన్నిపాఠశాలల విద్యార్థులకు ప్రతిభపోటీలు జరిగాయి. మండలకేంద్రంలో ఎం ఆర్సి భవనంలో నిర్వహించిన ఈపోటీలలో కాటాపురం హైస్కూల్ ప్రథమ స్థానం, రెండవ స్తానంలో గెలుపొందారు, తృతియస్తానంలో కస్తూర్బా హైస్కూల్ విద్యార్థులు వచ్చారు. ప్రతిభపోటీలు మండల స్తానంలో గెలుపొందిన విజేతలకు మళ్లీవారంలో జిల్లాస్థాయిలో ఉంటాయి.. మండలస్తాయిలో ఘనకీర్తి చాటిచెప్పారు .హైస్కూల్ హెడ్ మాస్టర్ బాణాల సుధాకర్ ప్రోత్సా హం, ఉపాధ్యాయులు కృషి, ఎంతోగొప్పది. విద్యార్థుల పట్టుదల కూడచాలా ఉంది. ప్రతిభపోటీలలో మండల టాఫర్లు రావడం అంటె ఆశామాసి కాదంటున్నారు. ఇంకా ప్రగతిలోకి రావాలని మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు అన్నారు. ఆయన చేతుల మీదుగ విజేతలకు బహుమతులను అందజేశారు .మిగతా పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రగతి వంతులుగ ఎదుగుటకు ఆపాఠశాలల ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎం,ఈ,ఓ కోరారు .కాటాపురం హైస్కూల్ ఉపాధ్యాయులు, భుజంగరావు మహిళాటీచర్ తదితరులు

# కులాంతర వివాహం చేసుకున్న వారి భద్రతకు చట్టం తేవాలి.

**రాజమల్ల సుకుమార్.**



**మంగపేట ఫిబ్రవరి, ప్రభాత వార్త.** తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో జరిగిన కులదురంకార హత్యను తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని గత ఐదు నెలల క్రితం దళితుడేనా వడ్లకొండ కృష్ణ బిసి కులానికి చెందిన భార్గవి కులాంతర వివాహం చేసుకున్నారు దీంతో తమ కుటుంబ పరువు పోయిందనే నెపంతో భార్గవి కుటుంబ సభ్యులు కృష్ణాను హత్య చేశారు ఈ నిందితులపై గతంలో అనేక కేసులున్నాయి వీరిని అరెస్టుతోనే సరిపెట్టకుండా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుచేసి కఠిన శిక్ష పడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భార్గవికి ప్రభుత్వ ఉద్యోగం తో పాటు భద్రత కల్పించాలని కృష్ణ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా కమిటీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం చట్టాలు ఎన్ని వచ్చినా కులాంతర్వాహం చేసుకున్న వారిపై హత్యలు దాడులు బహిష్కరణ జరుగుతున్న ప్రభుత్వాలు రక్షణ వ్యవస్థలు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నాయి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కులం తర్వాత చేసుకున్న వారికోసం ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని మాల మహానాడు డిమాండ్ చేస్తుంది రాష్ట్రంలో కులదురంకార హక్కులు జరుగుతున్నాయని వీటిని కళారూపాలు ఇతర ప్రసారం సాధారణ ద్వారా ప్రజలను చైతన్య పరిచి పెట్టడం జరిగిన వెంటనే నిర్మిత కాలువలో విచారణ జరిపి వారికి భరోసా ఇవ్వాలని సుకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# బీసీల యుద్ధభేరి సభను విజయవంతం చేయండి

**తోటకూరి శ్రీకాంత్**



**ములుగు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** నేడు జరిగే యుద్ధ బేరి సభను విజయవంతం చేయండి శ్రీకాంత్ రాజ్యాధికారాన్ని సాధించుకోవడం కోసం బీసీల యుద్ధ బేరి సభకు బీసీలు తరలిరావాలని బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ పిలుపు నిచ్చారు. హలో బీసీ చలో వరంగల్ కార్యక్రమానికి ములుగు జిల్లాలోని బిసిలు భారీ స్థాయిలో కదలి రావాలని శనివారం రోజున ఒక ప్రకటనలో శ్రీకాంత్ తెలిపారు. మీడియా నుండేశించి శ్రీకాంత్ మాట్లాడుతూ దశాబ్దాలుగా బీసీ కులస్తులు వెనుకబాటుకు గురవుతున్నారని అన్నారు. నేతలు మారిన బీసీల తల రాతలు మారలేదన్నారు. రేపు ఆదివారం రోజున హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే బీసీ యుద్ధభేరి సభకు జిల్లాలో నలుమూలల నుండి బీసీలు కదం తొక్కాలని కోరారు. రాజ్యాధికారంలో బీసీలు వెనుక బడి ఉన్నారని, బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరి సభకు రాజ్యసభ సభ్యులు మరియు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరవుతున్నట్లు తెలిపారు. బిసి ప్రజలారా మన రాజ్యాధికారం సాధించు కునేందుకు అన్ని కూలాలలో ఉన్న నాయకు, ప్రజలు తరలి వెళ్ళి బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రామంజపూర్ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన తహసిల్దార్

***ములుగు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :***

వెంకటాపూర్ మండలంలోని రామంజపూర్ గిరిజన ఆశ్రమం పాఠశాలను స్థానిక తహసిల్దార్ గిరిబాబు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలు విద్యార్థుల చదువులను అలాగే విద్యార్థులకు పెట్టే భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లా డుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన వారిని వారికి ఉత్తమ బోధన జరిపి వారికి మంచి భవిష్యత్తు అందజేయాలని ఆయన తెలిపారు. విద్యార్థులతో కలిసి ఎమ్మార్వో భోజనం చేశారు.



# పదవ తరగతి విద్యార్థులు స్నాక్స్ పంపిణీ.



**ప్రభాత వార్త ఏటూరు నాగారం:** స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు సాయంత్రం 4.15 నుండి 5.15 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న దృష్ట శనివారం నుంచి విద్యార్థులకు సాయంత్రం స్టడీ ఓవర్ లో స్నాక్స్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కే మల్లయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సాంబశివరావు ఉపాధ్యాయులు సమ్మయ్య,ప్రవళిక,శోభ,రాములు,శశిధర్ పాల్గొన్నారు.

# జిల్లాలో ఫుడ్‌సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ ఆకస్మిక దాడులు

**- డైన్ నైన్ రెస్టారెంట్, శక్తీపాల తయారీకేంద్రంలో తనిఖీలు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోఫోర్స్ బృందం రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్‌వి.కర్ణన్ ఆదేశాల ప్రకారం శనివారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్‌రెడ్డి, పి.స్వాతి, శివశంకర్ రెడ్డి, ప్రభాకర్, వినీల్ ల బృందం జనగామ పట్టణంలోని డైన్ 9రెస్టారెంట్, రఘునాథపల్లిలోని గోవర్ధనగిరి గ్రామంలో శక్తీపాలు, పాలపదార్థాల తయారీకేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా డైన్ నైన్ రెస్టారెంట్ వంటగది పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం, అపరిశుభ్ర రిఫ్రిజిరేటర్‌లో ఫుడ్‌సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయకపోవడం, సుమారు 21వేల 916రూపాయల విలువకలిగిన నిలువ చేసిన కుళ్ళిన మాంసపు ఉత్పత్తులను, హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన తందూరి చికెన్, మండి, కాలం చెల్లిన మష్రూమ్స్, లేబుల్ డిఫెక్ట్ కలిగిన బిర్యానీ తయారీలో వాడే జాపత్రి కాజు, నిషేధిత మయనీస్‌ను గుర్తించడంతో హోటల్ యాజమాన్యంపై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి, టాస్కోఫోర్స్ టీం అధికారులు తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అప్పటికప్పుడే ప్రజలఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి ఎఫ్.ఎస్ చట్టాన్ని ఉల్లంఘించినందుకు నోటీసులు జారీచేశారు. అలాగే రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామంలో గల శక్తిపాలు, పాల ఉత్పత్తుల తయారీ కేంద్రంలో విస్తృత తనిఖీ చేయగా పూర్తిగా అపరిశుభ్రత వాతావరణంలో పాలు, పాలఉత్పత్తుల తయారీ జరగడం, ఫుడ్ హ్యాండ్లర్స్ ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, తుప్పు పట్టిన యంత్రాలను పాలతయారీకి ఉపయోగించడం, స్టోర్‌రూమ్‌లో చనిపోయిన బల్లి ప్రక్కన అపరిశుభ్రంగా ఉన్నటువంటి ప్రదేశంలో పాల ఉత్పత్తి తయారీలో ఉపయోగించే ఆహార ముడిసరుకులు పెట్టడం గుర్తించినట్లు తెలిపారు. ఈగలు దోమలతో కూడిన సుమారు 50వేల రూపాయల విలువగల వంద కిలోల నెయ్యి, బ్యాచ్ నెంబర్, ఎక్స్పైరీ డేట్ లేనటువంటి సుమారు 26వేల 980రూపాయల 720కిలోల సరైన ఉష్ణోగ్రతలో ఉంచని ఫంగస్, ఈగలతో కూడిన పెరుగును అక్కడికక్కడే ధ్వంసం చేసారు. బ్యాచ్ నెంబర్ లేనటువంటి 1700కిలోల, ఒక లక్ష 22వేల నాలుగు వందల రూపాయలు విలువగల పెరుగును సీజ్ చేసి అనుమానిత శాంపిల్స్‌ను సేకరించినట్లు తెలిపారు. పాలతయారీ కేంద్రంలో మెయింటైన్ చేయవలసినటువంటి సరైన రికార్డులు లేకపోవడం, ఈరకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార



తయారీదారులు, ఆహారం అమ్మేవారు ఎంతటి వారైనా ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా సురక్షితమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని హెచ్చరించారు. లేనిచో చట్ట ప్రకారంక్రిమినల్ కేసులు నమోదు, సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించారు. ఆహారాన్ని తయారుచేసి, నిలువ, రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీపట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు నాణ్యమైన ఆహారపదార్థాలను అమ్మేటప్పుడు బాధ్యతతో వ్యవహరించాలన్నారు. సురక్షితమైన, పరిశుభ్రమైన కల్తీలేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులను టాస్క్‌ఫోర్స్ టీం హెడ్ జ్యోతిర్మయి సూచించారు. నిబంధనలు పాటించని వారికి చట్టప్రకారం శిక్ష తప్పదని హెచ్చరించారు.టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు..



# పదవ తరగతి విజయోస్తు స్మార్ట్‌లెర్నింగ్ మెటీరియల్ ఆవిష్కరణ

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

వచ్చే పదవతరగతి వార్షిక పరీక్షల్లో జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులందరూ ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలనే ఆశయంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విజయోస్తు



కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సౌజన్యంతో ముద్రించిన పదవ తరగతి గణితం విజయోస్తు స్మార్ట్ లెర్నింగ్ మెటీరియల్ ను శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నిపుణులైన గణిత ఉపాధ్యాయులు తయారు చేసిన ఈ స్టడీగైడ్‌ను జిల్లాలోని పదిమంది విద్యార్థులందరికీ అందించాలని సూచించారు. ఈ స్టడీ మెటీరియల్‌ను ఉపయోగించుకొని విద్యార్థులు గణితంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, అలాగే పదో తరగతి ఫలితాల్లో జిల్లాను మొదటిస్థానంలో నిలపాలని కోరారు. ఉపాధ్యాయులు ఈస్టడీ మెటీరి యల్‌లోని అన్ని అంశాలను విద్యార్థులచే సాధన చేయించాల న్నారు. అదేవిధంగా గణితంలో విజయోస్తు పుస్తకాన్ని రూపొందించినందుకు గాను జిల్లాకు చెందిన గణిత ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాదంశెట్టి రమేష్, ఏఎంఒ బొమ్మనబోయిన శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, ప్లానింగ్ సెక్టోరియల్ అధికారి తోట రాజు, ఏసీజీఈ రవికుమార్, పరీక్షల విభాగం కార్యదర్శి చంద్రభాను, తెలంగాణ గణితఫోరం నుంచి ఉపాధ్యాయులు వాసుదేవరెడ్డి, లింగం, మాడిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మండలస్థాయిలో ప్రజ్ఞోత్సవ పోటీలు

*జనగామ కల్చరల్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :*

జనగామ మండలస్థాయిలో ప్రజ్ఞోత్సవ పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని యశ్వంతపూర్ ఎంపీయుపిఎస్ విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే మండలస్థాయి ప్రజ్ఞోత్సవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా మండలస్థాయి పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభని కనబర్చారు. అదేవిధంగా జిల్లా జనగామ పట్టణంలోని వీవర్స్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, సెక్టోరియల్ అధికారి నరసింహారావు ముందు విద్యార్థులు ఇంపా ర్టెన్స్ ఎడ్యుకేషన్ అనే అంశంపై పాఠశాల విద్యార్థిని శాలిని మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో ప్రతిభను, ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయని ఉపాధ్యాయులు, విద్యాధికారులు, తల్లిదండ్రులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జీసీడీఓ గౌసియాబేగం, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మండలస్థాయి ప్రజ్ఞోత్సవం

*తరిగొప్పుల, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ తరిగొప్పుల ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, కళాత్మకతను వెలికి తీయుటకు ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ మండలస్థాయి ప్రజ్ఞోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి మాట్లాడుతూ ప్రజ్ఞోత్సవం వంటి కార్యక్రమాలలో విద్యార్థులను చదువుపై దృష్టి సారించి ఉన్నత పరిజ్ఞానాన్ని పొందడానికి ఉపయోగపడుతుందని, చురకుదనాన్ని తెలిపారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల తరిగొప్పుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బానోతు రవీందర్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ మండలస్థాయి ప్రజ్ఞోత్సవంలో కథలు చదవడం రాయడం బృంద నృత్యం, సోలో సాంగ్, స్కిట్, స్పెల్ విజార్డ్, క్విజ్, చిత్రలేఖనం మొదలైన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొడ లక్ష్మీనారాయణ, గునిగంటి యాదగిరి, తాళ్ళపల్లి శివ ప్రసాద్ ,శాగ కుమారస్వామి, బత్తుల నరేందర్, నిర్మల రాములు, గంగుల ప్రవీణ్‌కుమార్, సుజాత, శ్రీధర్‌రెడ్డి, రాజనరేష్, అనిత, సరిత,విజయ, మేరీ, అమర్నాథ్, కవిత, మహాలక్ష్మీ, అనూష, కరుణ పాల్గొన్నారు.



# నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**కుడా వైస్ ఛైర్మెన్,బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**మ్యూజికల్ గార్డెన్ లో కొనసాగుతున్న పనుల పరిశీలన...**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కుడా వైస్ ఛైర్మెన్/ బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. కుడా ఆధ్వర్యం లో కాకతీయ మ్యూజికల్ గార్డెన్ లో



కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను వైస్ ఛైర్మెన్ శనివారం క్షేత్ర స్థాయి లో పరిశీలించి పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా వైస్ ఛైర్మెన్ మాట్లాడుతూ గార్డెన్ లోని పిల్లల పార్క్ లో గతం లో ఏర్పాటు చేసిన పరికరాలు ఆట వస్తువులు దెబ్బతింటే వెంటనే వాటికి మరమత్తులు చేసి వినియోగం లోకి తేవాలని, క్యాంటీన్, ముందు భాగం లో గ్రీనరీ ఏర్పాటు చేయాలని, గార్డెన్ ప్రాంతం నుండి నాలా వెళుతున్నందున చెత్త చెదారం రాకుండా ఉండడానికి గార్డెన్ ముందు వైపు జాలీ ఏర్పాటు చేయాలని, నిర్మాణ సంబంధ అన్ని పనులు మార్చి చివరి లోగా పూర్తి చేయాలని అన్నారు. భద్రకాళి బండ్ యందు పూడికతీత (డిసిల్టింగ్) ప్రాంతాన్ని వైస్ ఛైర్మెన్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో కుడా సిపిఒ అజిత్ రెడ్డి ఈ ఈ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది

*నల్లబెల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

మండలంలోని రేలకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్



నాయకుడు వాంకుడోతు సరిత రవి దంపతుల కూతురు బిందు-కిషోర్‌ల వివాహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం హాజరై ఆ నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి పిఎసిఎస్ ఛైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, నాయకులు కిరణ్, వెంకటేశ్వర్లు, రాములు, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఇష్టానుసారంగా నిర్మాణాలు ఇరుకవుతున్న రోడ్లు..

### కనిపించని స్పెషల్ ఆఫీసర్లు పట్టింపు లేని కార్యదర్శులు...

.ప్రభతవార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో కొత్తగా కట్టుకుంటున్న ఇండ్లు ఇష్టానుసారంగా రోడ్లకు దగ్గర కట్టడం వల్ల వేసిన రోడ్లు పూర్తిగా ఇరుకుగా మారుతున్నాయి గ్రామాలలో ఒకప్పుడు విశాలంగా ఉండే రోడ్లు రానురాను ఇరుకుగా అవుతున్నాయి గ్రామాలలో కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్లు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నప్పటికీ పాత ఇండ్ల స్థలాలలో కట్టకపోవడం వాటిని ఎక్కువ పెంచుతున్నప్పటికీ రోడ్ల మీదకు వస్తు మురికి కాలువలను సైతం అక్రమనకు గురవుతున్నది డి ఎల్ పి ఓ డిపిఓ స్పెషల్ ఆఫీసర్లు పట్టింపు కరువైంది గ్రామాలలో కొత్తగా నిరూపించుకునే ఇండ్లు గ్రామ కార్యదర్శులకు ముందుగా తెలియపరచాలని సర్పంచులు ఇల్లు కడుతున్న యజమాని ముందుగా గ్రామపంచాయతీలో రసీదు పొంది కట్టడానికి అవకాశాలు కల్పిస్తే సరైన పద్ధతిలో కట్టే అవకాశాలు కనిపిస్తుంటాయి కానీ ఇష్టానుసారంగా కట్టడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని గ్రామంలో ఉన్న యువకులు వృద్ధులు తెలియజేస్తున్నారు ఒకప్పుడు ఎడ్ల బండ్లు పెద్ద వాహనాలు మోటార్ వాహన లు అటు ఇటు పోతున్న 14 ఫీట్ల రోడ్డు ఉన్నప్పటికీ రోడ్డు పక్కన ఇస్టను సారంగా గద్దెలు కట్టడం వలన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు గ్రామీణ వాసులు తెలియజేస్తున్నారు ఇట్టి విషయంపై మండల అధికారులు గానీ అభివృద్ధి అధికారులు గాని తాసిల్దార్ లు గాని గ్రామంలో ఉండే కార్యదర్శి గాని పట్టింపు లేక ఇష్టానుసారంగా కట్టడంతో రానురాను తీవ్ర ఇబ్బందులకు గురై అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి ఒకప్పుడు ఇంటి పర్మిషన్ లేదా హద్దులు చూపించి కట్టుకునేవారు కానీ ఈరోజు అలాంటి పరిస్థితులే కనబడడం లేదు ఇష్టం వచ్చినట్లు రోడ్లమీద మురికి కాలువల మీద కట్టడాలు కట్టడం వల్ల వర్ష కాలములో లోతట్టు వార్డులు అనగా ఇల్లు లేని గుడిసెల్లో నివసించే వారి ప్రాణము ఆస్తి నష్టం అయ్యే అవకాశాలు గ్రామాలలో కూడా జరిగే అవకాశాలు ఉన్నాయి గ్రామాలలో స్పెషలాఫీసర్లు సెక్రెటరీ సర్పంచులు వార్డ్ సభ్యులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం వలన లోతట్టు ప్రాంతాలు జలమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి ఇదే తరుణంలో పట్టణ ప్రాంతాల్లో డ్రైనేజీ మిద చెరువుల పై కబ్జా చేసి కట్టడం వలన పట్టణ ప్రాంతాలు. ప్రాణనష్టం వచ్చినట్లు టీవీలలో పత్రికలలో ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం.గ్రామాలలో గ్రామ సెక్రెటరీ పట్టింపు చేసి డ్రైనేజీ కాలువల మీద కానీ బాటల మీద గాని గద్దెలు ఇసుక కంకర ఇష్టం వచ్చినట్లు చేసినచో శాఖపరమైన చర్యలు తీసుకున్నట్లయితే అలాంటి వాటికి తావు ఇవ్వదని అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని అదేవిధంగా మొదటిగా ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ తీసుకొని ఉన్నట్లయితే గ్రామపంచాయతీ ద్వారా పర్మిషన్ లెటర్ తీసుకొని ఉంటే సమస్యలు ఉండవని నిబంధనాలను పాటించాలని తెలిపినప్పటికీ భయం భక్తితో కట్టుకునే అవకాశాలు కనిపిస్తుంటాయి కానీ అలాంటి నియమ నిబంధనలు ఏర్పాటు చేయక రోడ్డు పైనే డ్రైనేజీ కాలువలు నల్ల పైపులు వేయడం వల్ల రాను రాను ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే అవకాశాలు ఎంతో ఉన్నాయని ముందు జాగ్రత్తగా గ్రామ అధికారులు చర్యలు తీసుకున్నట్లయితే అలాంటి ప్రభావం కనిపించదని ప్రజలు పత్రిక ద్వారా ప్రజలు యువకులు ప్రాంతవాసులు తెలియజేస్తున్నారు....



# బలమైన బి.సి గొంతులకు మద్దతుగా నిలవాలి

### రాజ్యాధికారంతోనే దుర్మార్గ చట్టాలను అడ్డుకోవాలి

### సైకిల్ యాత్ర విరామ సభలో పలువురు బి.సి నాయకులు

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

బి.సి ల విముక్తి కోసం త్యాగాలు చేసే బలమైన గొంతులకు బి.సి సమాజం అండగా నిలవాలని, సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా దక్కాలంటే రాజ్యాధికారంతోనే సాధ్యమని బి.సి రైటర్స్ వింగ్ చైర్మన్ చింతం ప్రవీణ్ కుమార్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల సాధనతో పాటు కామారెడ్డి డిక్లరేషన్ అమలు డిమాండ్ చేస్తూ గత 14 రోజులుగా కొనసాగుతున్న బి.సి ఆజాధి సైకిల్ యాత్ర విరామ సభకు వారు హాజరై మాట్లాడారు. జనవరి 19 న జనగామ జిల్లా ఖిలాశపూర్ లో ప్రారంభమైన బి.సి సైకిల్ యాత్ర శనివారం వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ కోటలో విరామం ప్రకటించారు. సైకిల్ యాత్రకు నాయకత్వం వహిస్తున్న బి.సి ఉద్యమకారులు బత్తుల సిద్దేశ్వర్లు, చాపర్తి కుమార్ లు మాట్లాడుతూ బృందం చట్టసభల్లో బి.సి రిజర్వేషన్ల కోసం గత పార్లమెంటు ఎన్నికల ముందు 400 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ఖిలాశాపూర్ లో విరామం ప్రకటించామని, అక్కడ నుండి ప్రారంభమైన సైకిల్ యాత్ర చారిత్రక ఖిలా వరంగల్ కోటలో విరామం ప్రకటించామని అన్నారు. గతంలో స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కోసం ఆమరణ నిరహార దీక్ష చేసామని, బి.సి. ఉద్యమానికి ఊపిరిలాగ నిలుస్తున్న బలమైన గొంతులకు బి.సి లు మద్దతుగా నిలవాల్సి న బాధ్యత వుందని అన్నారు. ఒకనాడు బహుజన రాజ్యం కోసం కాన్షీరాం, మారోజు వీరన్నలు బలమైన గొంతులుగా ఉన్నారని, ప్రస్తుతం తెలంగాణలో బి.సి ల తరుపున బలమైన గొంతుగా ముందుకు వస్తున్న తీన్మార్ మల్లన్నకు బి.సి సమాజం అండగా నిలవాలని అన్నారు. ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బహుజన సమాజానికి తీరని అన్యాయం జరుగుతుందని, ఇ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను తీసుకొచ్చిన బిజెపి ప్రభుత్వాన్ని, అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాల్సి న సమయం ఆసన్నమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం స్థానిక సంస్థల్లో బి.సి లు ఎక్కువ సీట్లు గెలిచేందుకు హనుమకొండ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 2 న జరుగు బి.సి రాజకీయ యుద్ధ బేరిలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. సైకిల్ యాత్రలో పాల్గొన్న పర్వత సతీష్, కొంగర నరహరి, కె విజయ్ కుమార్, బత్తుల రాంనర్సయ్య, చింతలగారి వెంకటస్వామి, గుంటుక నవ్య, కోట్ల వాసుదేవ్, పిట్టల వెంకటేష్, గునిగంటి విష్ణువర్ధన్, కౌటం రవికుమార్, తదండ్ల రంజిత్, బరుబట్ల రవి, కొయ్యాడ రాజేష్, చెరుపల్లి సునీల్, తొడేటి సుధాకర్, సన్నగల్ల జహంగీర్ లకు మెమొంటోలు ఇచ్చి, శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా బి.సి జాక్ చైర్మన్ సూరం రవీందర్, బి.సి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కొంగ వీరాస్వామి, గీసుగొండ మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భీమగాని సౌజన్య, బి.సి ఐక్య సంఘర్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఏదునూరి రాజమోలి, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, తీన్మార్ మల్లన్న టీం నాయకులు మాధం నరేష్, బి.సి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ బుసిగొండ ఓంకార్, వివిధ సంఘాల నాయకులు చిలువేరు రాంచందర్, సూరం నిరంజన్, సింగారపు అరుణ, డాక్టర్ కొనతం కృష్ణ, పెండల సంపత్, జంగిలి శ్రీనివాస్, పరుషరాములు, అవ్వారు వేణు, రాజ్ కుమార్, తుమ్మ తిరుపతి, సాగర్ల ఉన్న శ్రీనివాస్, పుప్పాల రాజు, బొలుగొద్దు శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.





# పెళ్ళిలో డిజే ఆపరేటర్ పై కత్తితో దాడి..

### .కేసు నమోదు చేసిన ఎస్సై ప్రవీణ్ కుమార్

ప్రభాత వార్త ఎల్కతురి

మండలంలోని భావుపేట్ గ్రామానికి చెందిన ఈరెల్లి మధు తండ్రి సారయ్య పై ప్పున్న అనిరుధ్ (సిద్దు)తండ్రి రవి శుక్రవార రాత్రి ఓ పెళ్లి భరత్ కార్యక్రమములో గొడవలో తలువారుతో అనిరుధ్ అనే అదే గ్రామానికి చెందిన వ్యక్తి నాపై దాడి చెసి నన్ను తీవ్రంగా గాయ పర్చరని స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేశాడు వారు తెలిపిన వివరాలు ప్రకారం డిజె ఆపరేటర్ గా పనిచేస్తున్న క్రమంలో సౌండ్ పెంచమని అని అనిరుధ్ అనే వ్యక్తి ముందుకు నడుస్తున్న డీజే బండిని ఆపి నాపై దాడి



చేసి నన్ను గాయపరిచారని అన్నారు దగ్గర్లో ఉన్న వ్యక్తులు 108కు ఫోన్ చేసి ఎంజిఎంకు తరలించి వైద్య పరీక్షలు చేసుకున్నాని స్థానిక పోలీసులకు వివరించారు అనంతరం గాయ పర్చిన వ్యక్తి పై ఫిర్యాదు చేసిన ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తి చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు...




# ఆపరేషన్ స్మైల్ ద్వారా 161 చిన్నారులకు విముక్తి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

ఆపరేషన్ స్మైల్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 161 చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. గత నెల జనవరి మొదటి తారీఖు నుండి నెలాకరు వరకు కేంద్ర ప్రభుత్వం



ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో బాల కార్మికులు, బడి మానేసిన 161 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించడం జరిగింది.ఇందులో 137 మంది బాలలు, 24మంది బాలికలు వున్నారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణకు చెందిన 92, ఇతర రాష్ట్రాలకు 69మంది చిన్నారులు ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. ఈ తనిఖీల్లో చిన్నారులచే పనులు చేయించుకుంటున్నా ఏడుగురు షాపు యజమానులపై కేసులు ఏడు కేసులు నమోదు కాబడ్డాయి. అలాగే ఈ తనిఖీల్లో ఉత్తరప్రదేశ్ చెందిన బాలికను దర్పణ్ యాప్ ద్వారా గుర్తించి బాలికను తల్లిదండ్రులకు అప్పగించదమైనదని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని. ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై బాలల న్యాయ చట్టం అనుసరించి చిన్నారులను పనిలో పెట్టుకున్న యాజమాన్యంకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 50వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# వరంగల్ పోలీసులకు అర్చరీ క్రీడలో పతకాల పంట

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న మూడవ తెలంగాణ రాష్ట్ర ఏట్పుపైపోలీస్ క్రీడల్లో వరంగల్ కమీషనరేట్ పోలీసులు అర్చరీ క్రీడలో రికార్డు సృష్టించారు. ఈ క్రీడలో వరంగల్ కమిషనరేట్ పోలీసులు ఏకంగా ఐదు పతకాలను సాధించారు. ఇందులో మూడు బంగారు పతకాలతో పాటు ఒక రజితం, ఒక కాంస్యం పతకాన్ని గెలుచుకున్నారు. స్పెషల్ బ్రాంచ్ ఎస్.ఐ అనిల్ 50 మరియు 30 మీటర్లు, ఒలంపిక్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించగా, మరో ఎస్. ఐ రాజేందర్ ఒలంపిక్ విభాగంలో సిల్వర్ గెలుచుకోగా, కానిస్టేబుల్ రాహుల్ ఇదే విభాగంలో కాంస్యం పతకాన్ని గెలుచుకొని ఒకే విభాగంలో మూడు పతకాలను ఒకే విభాగం పోలీసులు గెలుచుకొని చరిత్ర సృష్టించారు.పతకాలను గెలిచిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందనలు తెలిపారు.



# మాలలను పెంచి పోషించింది కాంగ్రెస్‌పార్టీ..!

### ఖర్గే మాల.. అందుకే వర్గీకరణ కావడంలేదు

### - వెంకటస్వామి, మల్లు కాంగ్రెస్‌పార్టీని శాసిస్తున్నారు

### - రేవంత్‌రెడ్డి కృతజ్ఞత మర్చిపోయాడు

### - ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నేను పుట్టకముందునుంచి ఇప్పటివరకు మాలలకు అనుకూలం కాంగ్రెస్ పార్టీనే... మాలలను పెంచి పోషించింది కాంగ్రెస్ పార్టీనే అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను తక్షణం అమలుచేయాలని కోరుతూ మందకృష్ణ మాదిగ హైదరాబాద్‌లో ఈనెల 7వ తేదీన తలపెట్టిన వెయ్యిగొంతులు లక్షడప్పుల దండోర సాంస్కృతిక మహాప్రదర్శన కార్యక్రమం దిగ్విజయం చేయాలని కోరూతూ జనగామ జిల్లాకేంద్రంలో జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో శనివారం నెహ్రూపార్కు నుంచి ఎమ్మార్పీఎస్ జెండాలు, బ్యానర్‌లు పట్టుకొని ర్యాలీగా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తిరిగి ర్యాలీగా ఎస్ఎంఆర్ గార్డెన్ వద్దకు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ ఈనెల 7న మాదిగలు డప్పువేసుకొని మాదిగ ఉపకులాల వారు వారి సంప్రదాయ వస్తువులు పట్టుకొని రావాలని పిలుపునిచ్చారు. మాదిగలకు చెప్పులుకుట్టే కుల వృత్తి ఉందని దాని గురించి సిగ్గుపడకుండా ఉండాలన్నారు. రాముడి కాలంలో కుర్చీమీద చెప్పులు కూర్చున్నాయని అది మరిచిపోవద్దని గుర్తుచేశారు. మన డప్పుతో ప్రదర్శన చేస్తే ప్రపంచం మనవైపు చూస్తుందన్నారు. మాదిగ అంటే అవమాన కులం అని భయపడ్డప్పుడు మనకు గుర్తింపు రాలేదని, ఎమ్మార్పీఎస్ వచ్చాక మాదిగ అనేది ముందుకువచ్చిందన్నారు. మనం మాదిగ అని చెప్పినప్పుడు మాదిగ పేరుకు గౌరవం పెరిగిందన్నారు. ఫిబ్రవరి 7న కార్యక్రమం ఎందుకు చేస్తున్నామో తెలుసా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుమేరకు మనం సంబరాలు జరుపుకున్నామని, ఐతే ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో ఇచ్చిన హామీ మేరకు నిలబడలేదని, అందుకే మనం తిరిగి రోడ్డెక్కుతున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధిస్తే రాబోయే వందతరాల భవిష్యత్‌కోసం పనిచేస్తున్నానని, నాకు మద్దతు ఇస్తాం అంటే అన్నిపార్టీలకు మద్దతు ఇచ్చానని, మాట తప్పితే నేను వారిపై యుద్ధం చేశానన్నారు. నా లక్ష్యం గొప్పదని, నేను నా కండువా మారలేదని, మార్చితే అనేక పదవులు అనుభవించే వాడినని తెలిపారు. ఆర్.కృష్ణయ్య బీసీ ఉద్యమం నుంచి పక్కకు జరిగి నాలుగుపార్టీలు మారాడని, కానీ నేను ఒకే కండువా కప్పుకున్నానని, తెలిపారు. అప్పట్లో చంద్రబాబు ఎంపీ టికెట్ ఇస్తే నేను ఆ రెండు అక్షరాలకోసం కాదని ఏబీసీడీ వర్గీకరణకోసం నేను పనిచేస్తున్నానని తిరస్కరించానన్నారు. నేను అన్నిపార్టీలకు మద్దతు ఇచ్చానని, అందులో భాగంగా బీజేపీ నరేంద్రమోడీ కి కూడా మద్దతు ఇచ్చామన్నారు. సుప్రీంకోర్టు రాష్ట్రాలు ఏబీసీడీ వర్గీకరణ చేయాలని చెప్పినా రేవంత్‌రెడ్డి శాసనసభలో ఐదునెలల నుంచి హామీ చేయడం లేదని అందుకే ఈ కార్యాచరణ ప్రకటించినట్లు తెలిపారు. మహబూబ్‌నగర్‌లో మాదిగలు ఎక్కువగా ఉన్నారని, రేవంత్‌రెడ్డి తన ఐదు పదవులు మాదిగల మద్దతుతో ఇప్పుడు సీఎం పదవి వరించిందన్నారు. ఆనాడు చెప్పాడు.. కృతజ్ఞత మర్చిపోయాడని విమర్శించారు. హామీలు మాదిగలకు ఇచ్చి మాలలకు ఉద్యోగాలు కల్పించారన్నారు. దళితులలో 58కులాలు ఉన్నాయని కేవలం మాలలుతప్ప మిగిలిన 57కులాల వారందరూ వర్గీకరణకు మద్దతు ఇస్తున్నారన్నారు.

**-వర్గీకరణకు వ్యతిరేకం కాంగ్రెస్‌పార్టీ.. అందులోని మాల లీడర్లు..:**

ఎస్సీ వర్గీకరణకు ప్రస్తుతం వ్యతిరేకం అంతర్గతంగా కాంగ్రెస్‌పార్టీ కారణం అని, కాంగ్రెస్‌పార్టీలో ఉన్న మాల లీడలర్లు దీనిని అడ్డుకుంటున్నారన్నారు. మాలలను పెంచి పోషించింది కూడా కాంగ్రెస్‌పార్టీనేని ఆరోపించారు. నేను పుట్టకముందునుంచి ఇప్పటివరకు మాలలకు అనుకూలంగా కాంగ్రెస్‌పార్టీ వ్యవహరించిందన్నారు. అందులో ముఖ్యుడు మల్లికార్జున ఖర్గే మాల అందుకే వర్గీకరణ ముందుకు పోవడం లేదని, అలాగే జి.వెంకట్‌స్వామి, మల్లు కుటుంబాలు కాంగ్రెస్‌పార్టీని శాసిస్తున్నాయని ఆరోపించారు. యుపీఎ ప్రభుత్వంలో ముగ్గురు మాలలు శాసించారని అందుకే వర్గీకరణ ఆపారని ఆరోపించారు. మాదిగలు వందకు డెబ్బై మంది ఉన్నా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు రెండు టికెట్లుకూడా ఇవ్వలేదన్నారు. మాల సింహగర్జన పెట్టి తొడలు కొట్టారని, గోదావరిఖనిలో మాలలు ప్రెస్‌మీట్ పెట్టి మరీ మందకృష్ణ మాదిగను చంపుతామని స్టేట్మెంట్ ఇచ్చారని తెలిపారు. ఈనెల 7న జరిగే వెయ్యిగొంతులు లక్షడప్పుల దండోర సాంస్కృతిక మహాప్రదర్శన కార్యక్రమం దిగ్విజయం చేయాలని ఆయన ఈసందర్భంగా పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## బదిలీపై వెళ్లిన డీఈఓ రాముకు ఘనసన్మానం

*జనగామ టౌన్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :*

జనగామ జిల్లానుంచి బదిలీపై వెళ్లిన డీఈవో కె.రామును జనగామ జిల్లా విద్యాశాఖచే ఘనంగా సన్మానించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ అధ్యక్షతన వీడ్కోలు సమావేశమును సమావేశం మందిరంలో శనివారంఏర్పాటు చేశారు. జిల్లా విద్యాశాఖపై తనదైన ముద్రవేసి జిల్లాను అగ్రగామిగా నిలిపిన వ్యక్తి, చేసే ప్రతి పనిలో అంకితభావం, మంచి క్రమశిక్షణ కలిగిన అధికారిగా గుర్తింపు పొందిన అధికారి బదిలీపై వెళ్ళినా మనఅందరికి ఆదర్శంగా నిలిచిన వారికి అభినందనలు అని, వారి పనిలోని అంకితభావంను మనం ఆదర్శంగా తీసుకొని జిల్లాను అగ్రగామిగా ఉంచుతామని జనగామ డీఈవో రమేష్ తెలియచేశారు. అనంతరం వివిధ సంఘాల బాధ్యులు వారితో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం సెక్రటరీ చంద్రభాను, సహాయ జిల్లాపరీక్షల అధికారి టి.రవికుమార్, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారి. రవీందర్, సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్లు తోట రాజు, బి.శ్రీనివాస్, గౌసియా బేగం, నరసింహ రావు, వివిధ మండల విద్యాశాఖ అధికారులు రఘునందన్ రెడ్డి, కజియ రాణి, నర్సయ్య, కొముర‌య్య, కార్యాలయ సూపరింటెండెంట్ మహమూద్, పవన్, నురొద్దిన్, గౌతంరాజు,ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులు, ఏపీఓ శ్రీధర్, డిసిఇబి సహాయ కార్యదర్శి మెరుగు రామరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీత రాము మాట్లాడుతూ జిల్లాలో పనిచేసిన కాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. పని విషయంలో ఎప్పుడూ వెనుకడుగు వేయలేదని, జిల్లా పాలనా అధికారి చెప్పిన ప్రతిపనిని సకాలంలో పూర్తిచేశానని అంటే అది ప్రతీఒక్కరి కృషి వల్లనే సాధ్యంఅయ్యిందన్నారు. మూడుసార్లు ఉత్తమ అధికారిగా ప్రశంస పొందటం వెనుక అందరి సహకారంతోనే సాధ్యమైందన్నారు. ఈసందర్భంగా జిల్లా అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు కార్యాలయ సిబ్బంది, ప్రవైట్ పాఠశాల సంఘబాధ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయస్థానం ఏర్పాటుతో పలుసమస్యలకు పరిష్కారం

### -రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

న్యాయస్థానం ఏర్పాటుతో ప్రజలకు సత్వరం న్యాయసేవలు అందించేందుకు మార్గం సుగమం అయ్యిందని రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి సూరేపల్లి నంద అన్నారు. జనగామ జిల్లాస్టేషన్‌ఘన్పూర్ డివిజన్‌కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి/ ప్రథమశ్రేణి న్యాయస్థానం భవనాన్ని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి,సెషన్స్‌జడ్జి డి.రవీంద్రశర్మ ఆధ్వర్యంలో రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి సూరేపల్లి నంద శనివారం సాయంత్రం ప్రారంభించారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన కోర్టులో పలువిభాగాల ఏర్పాట్లను ప్రారంభిస్తూ పర్యవేక్షించారు. అనంతరం కోర్ట్‌లో ఏర్పాటుచేసిన సభను జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు.ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న స్టేషన్ ఘన్పూర్ ప్రాంతప్రజల చిరకాలవాంఛ ఎట్టకేలకు నెరవేరినట్లు అయ్యిందని, ఇదిప్రజల హక్కుగా భావించాలన్నారు. ఇకపై కేసులు జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరింపబడతాయని, పెండెన్సి కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని జడ్జిలకు సూచించారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులను సత్వరమే పరిష్కరించుకోవచ్చునని, బెయిల్ అన్నది తప్పనిసరి అని, జైల్‌అనేది మినహాయింపు అనే దృక్పథంతో సుప్రీంకోర్టు, హైకోర్టల సమన్వయంతో త్వరగా కేసులను పరిష్కరించే విధంగా ఆలోచిస్తున్నామన్నారు.ప్రతీకేసుపై ప్రత్యేక దృష్టిపెట్టాలని వేగవంతంగా న్యాయం అందించాలని అందుకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని జవాబు దారితనం, పారదర్శకతతో ఆన్లైన్ ద్వారా పరిష్కారానికి డిజిటల్ విధానాన్ని వినియోగించుకోవాలన్నారు. తద్వారా సమయం వృధాకాదని ఆమె తెలిపారు. హనుమకొండ నుండి సుమారు 3వేల కేసులు ఈ న్యాయస్థానం పరిష్కరించనున్నది అన్నారు.కక్షిదారులకు సొమ్ముతోపాటు సమయం వృధాకాకుండా కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకే కోర్ట్ భవనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, సెషన్స్‌జడ్జి డి.రవీంద్ర శర్మ మాట్లాడుతూ2022, జూన్ 01వతేదీ నుండి జనగామ జిల్లాలో జిల్లాకోర్టు సేవలు అందిస్తుండగా, మారుమూల ప్రజలకు కూడ అదేవిధంగా సకాలంలో సత్వరమే న్యాయసేవలు అందించేలా సుమారు 35కి.మీ. దూరప్రాంత ప్రజలశ్రమ తగ్గించాలని, వారిసౌలభ్యం కోసం న్యాయస్థానం ఏర్పాటుకు కృషి చేసినట్లు తెలిపారు.అందుకు హైకోర్ట్ స్పందించి ప్రభుత్వం జి.ఓ.ఎమ్.ఎస్. నెం.60, తేదీ.5-10-2023న స్టేషన్ ఘన్పూర్‌లో కోర్ట్ భవనం మంజూరు చేయడమే గాక జిల్లా కలెక్టర్ ఎస్సి బాలుర వసతిగృహం కేటాయించారని, భవన మరమ్మతులు కొరకు హైకోర్ట్ రూ.6.50లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా న్యాయస్థానం 2 లక్షలు, పలువురు దాతల సహకారంతో అవసరాలకు తగినట్లుగా మరమ్మతులు చేపట్టామన్నారు.పూర్తైన భవనాన్ని ఆర్ఓసీ నె..63/2025, తేదీ.20.01.2025 న ఉత్తర్వులు జారీ చేయగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప ఇంచార్జ్‌గా వ్యవహరించనున్నారని జిల్లాజడ్జి తెలిపారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ డివిజన్‌కేంద్రం మున్సిపాలిటీగా మారడం న్యాయస్థానం ఏర్పడటం అభివృద్ధికి సంకేతంగా చెప్పారు. ఈప్రాంతం అంచలంచెలుగా దిన దినాభివృద్ధి చెందుతుందని, న్యాయస్థానం ఏర్పాటుతో ప్రజల ఇబ్బందులు సమస్యలు తొలగిపోతాయని తెలిపారు.అనంతరం హైకోర్టు జడ్జి సూరేపల్లి నందను పూలమాలలతో శాలువాతో సన్మానించి మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డిసిపి రాజమహేంద్రనాయక్, జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్, సీనియర్ సివిల్ జడ్జ్ ఈ.సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ జి.శశి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కే.సందీప, జిల్లా అధికారులు, జనగామ స్టేషన్ ఘన్పూర్ న్యాయవాదులు, రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యులు ఫణీంద్ర భార్గవ, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై.చంద్ర రుషి, డి జనార్దన్, రవీంద్ర, రమేష్ పాల్గొన్నారు.







## మార్కండేయ కాలనీ అభివృద్ధికి సహకరిస్తాం: డా. రమేష్

*నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

పద్మశాలీల ఆరాధ్య దైవం మార్కండేయుని జయంతి సందర్భంగా నర్సంపేట మార్కెండేయ కాలనీలో కాలనీవాసులకు అధ్యక్షులు పెండెం శివానంద్ ఆధ్వర్యంలో మార్కండేయ చిత్రపటం, వంశవృక్షాన్ని డా.మార్త



రమేష్ వితరణ చేశారు. ఈ సందర్భంగా డా. రమేష్ మాట్లాడుతూ భక్త మార్కండేయుడి లాంటి మహనీయుడి జయంతి వేడుకలను కులబాంధవుల సమక్షంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. మార్కెండేయ కాలనీ సొంత నిధులతో కాలనీ అభివృద్ధి చేసుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. మార్కండేయ కాలనీ ప్రతిష్టించే మార్కండేయుని దేవాలయానికి తన వంతు సహాయం ఉంటుందని డా.మార్త రమేష్ అన్నారు. కుల బాంధవులు ఐక్యతగా ఉంటే రానున్న స్థానిక ఎన్నికల్లో విజయం సాధించవ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అసోసియేట్ అధ్యక్షులు దుస్స శివశంకర్, రాష్ట్ర కార్యదర్శి వలపదాసు శ్యామ్, మార్కండేయ కాలనీ కార్యదర్శి సుభాష్, యువజన సంఘం కార్యదర్శి పర్ష శ్రీధర్, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తక్కలపల్లి ఉమా, సర్వాపురం కార్యదర్శి సిరిమల్లె నరేందర్, పాషికంటే రమేష్, గొల్లపల్లి మల్లేశం, మార్త మహాలక్ష్మితో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

*నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

స్వతంత్ర సమరయోధుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కీర్తిశేషులు, కీసరి ముత్తయ్య సతీమణి కీసరి ముత్తమ్మ శనివారం అనారోగ్యంతో మృతిచెందగా



ముత్తమ్మ మృతదేహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళ్లర్పించి వారి కుమారులు కీసరి నరేందర్ కీసరి వెంకటేశ్వర్లులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవికుమార్, మాజీ వార్డు సభ్యులు పేరం బాబురావు, రాయపురం పెద్దరాజు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గీతంజలి హైస్కూల్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

*నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీషుమీడియం హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఒకరోజు తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయుల పిల్లలకు పాఠాలు బోధించారు. విద్యార్థులు తమ అనుభవాలను తెలుపుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఆదర్శమని, విద్యార్థులకు పాఠాలు నేర్పించడం వెనుక ఉపాధ్యాయుల ఎంతో కృషి ఉందని తెలిపారు. పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, విద్యార్థులు చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలను, నైపుణ్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సామాన్యుడిపై బారాలు మోపడమే లక్ష్యంగా బడ్జెట్

### -తెలంగాణ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్లో మొండి చేయి

*నర్సంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

రైతులను దేశీయ వ్యవసాయాన్ని దీవాలా తీయించి కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కుట్రలో భాగంగానే పంటల మద్దతు ధర చట్టం, ఉత్పత్తి ఖర్చుల తగ్గింపు ప్రస్తావన లేకుండానే కేంద్ర బడ్జెట్



ప్రవేశపెట్టడం ఆందోళనకరమని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ ఆచరణలో చేతిలో బెల్లం పెట్టి మోచేతితో నాకమన్నట్లు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించి దోచుకునే విధంగా బడ్జెట్ రూపకల్పన చేస్తున్నారని దేశానికి వెన్నుముఖ అయిన దేశీయ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించకుండా రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం ప్రకటించకుండా పంటల ఉత్పత్తి ఖర్చులను తగ్గించకుండా వ్యవసాయ పారిశ్రామికరణ అభివృద్ధిని చేపట్టకుండా దేశ అభివృద్ధి ఏ విధంగా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు.

## నాటుసార విక్రయాలపై ఎక్సైజ్ శాఖ అధికారుల దాడులు

### -తహసీల్దార్ ముందు నిందితుల బైండోవర్

*నల్లబెల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

అక్రమంగా నాటుసారా విక్రయిస్తున్న స్థావరాలపై నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి వరంగల్ అర్బన్ టాస్క్‌ఫోర్సు ఎస్ఐ రమాదేవి సిబ్బంది దాడులు చేసి నింధితులపై కేసు నమోదు చేసి తహసీల్దార్‌కు బైండోవర్ చేసిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎక్సైజ్ శాఖ, టాస్క్‌ఫోర్సు అధికారుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన మూడు విజయ, బోల్ల సమ్మక్క, గొర్రె సాంబలక్ష్మి అనే వ్యక్తులు నాటుసారా(గుడుంబా) విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారంతో శుక్రవారం అర్ధరాత్రి దాడులు నిర్వహించగా ఈ దాడులలో 20 లీటర్ల నాటుసార స్వాధీనం చేసుకొని పైన తెలిపిన నింధితులపై కేసు నమోదు చేసి శనివారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో వారిని తహసీల్దార్ ముప్పు కృష్ణముందు బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి, టాస్క్‌ఫోర్సు ఎస్ఐ నరేష్‌రెడ్డి పేర్కొన్నారు. నాటుసారా తయారి చేసిన, విక్రయించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని శిక్షలు విధించబడుతాయని తహసీల్దార్ ముప్పు కృష్ణ నింధితులను హెచ్చరించారు. వీరి వెంట ఎక్సైజ్, టాస్క్‌ఫోర్సు సిబ్బంది తదితరులు ఉన్నారు.





# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ప్రమాదంలో గాయపడ్డ మహిళ మృతి

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని లింగగిరి గ్రామంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అనుముల జ్యోతి(36) ఆదివారం పని నిమిత్తం తన పెద్ద కుమారుడిని తీసుకొని ద్విచక్ర వాహనం నుండి వరంగల్‌కు బయలుదేరారన్నారు. ఊరు దాటకముందే ప్రమాదవశాత్తు వాహనం నుండి కింద పడిందన్నారు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు తగలగా చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజిఎంకు తరలించారన్నారు. చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి శనివారం మృతిచెందిందన్నారు. మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు. భర్త యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలిసులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరికలు

*నల్లబెల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి నాగరాజు యాదవ్‌తో పాటు సీనియర్ నాయకులు కంచరవి, రఘువీర్, పోరిక వినయ్, అడ్డ అశోక్, గణేష్, గుగులోతు సుమన్, పవన్, మూడు సురేష్‌లు, కాంగ్రెస్ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో శనివారం చేరారు. వీరికి ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మండల పార్టీ అధ్యక్షుడు



తడుక వినయ్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరడం హర్షనీయమని రాణా ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడి నాయకత్వంలో పేద, మధ్యతరగతి ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన వివిధ పార్టీలకు చెందిన నర్సంపేట నియోజకవర్గంలో యువత భారతీయ జనతా పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని ఆయన తెలిపారు. సుస్థిర ప్రభుత్వం సమర్ధపాలన కేవలం భారతీయ జనతా పార్టీతోనే దేశంలో సాధ్యమని గమనించి యువత బిజెపి వైపు చూస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలన సంవత్సరం పూర్తయినప్పటికి ఏ ఒక్క సరిగ్గా అమలుకాక పోగా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు సైతం నీటిమూటలుగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాభోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అదేవిధంగా రాభోయే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నుండి యువతకు పెద్ద పీట వేస్తామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మండల నాయకులు వల్లె పర్వతాలు, ఈర్ల నాగరాజు, సుదగాని ప్రమోద్, దీకొండ సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## వెలమ సంక్షేమ సంఘం సర్వ సభ్యసమావేశం

*ఖానాపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో వెలమ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం పొల్సాని రవీందర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. జామా లెక్కలు, నూతన అధ్యక్షునిగా నడిపెల్లి రాజేశ్వర్‌రావును, ప్రధాన కార్యదర్శిగా అడ్డూరి మోహన్‌రావులను ఎన్నుకున్నారు.

# జిల్లా రైస్ మిల్లర్ల సహకారముతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

## ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర.

**భూపాలపల్లిటౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** భూపాలపల్లి క్రిష్ణకాలనీ రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే కు కళాశాల ప్రిన్సిపల్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు సన్న హాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఉన్నత పాఠశాల స్థాయి వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తిని సాయంత్రం తరగతులకు హాజరయ్యేవారని, ఇంటర్ విద్యార్థుల విషయానికి వచ్చేసరికి



మధ్యాహ్న భోజనం అందకపోవడంతో విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉండన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఆలోచన చేసి విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా, భూపాలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతులను ఏర్పాటు చేసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు విద్యను అభ్యసించడానికి వస్తున్నారని అన్నారు. అనంతరం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతి గౌడ్ కు ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి, అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు దేవన్ రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి గౌడ్ ప్రధాన కార్యదర్శి సంతోష్ పిసిసి మెంబర్ చల్లూరి మధు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర కొమురయ్య పిప్పాల రాజేందర్ దాట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# డిటిఎఫ్ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా సుధాకర్

**చిట్యాల, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త :**





డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా మండలంలోని నైన్ పాక పాఠశాల ఉపాధ్యాయుడు ఎం సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, తిరుపతి లు తెలిపారు. ఈ మేరకు చిట్యాల మండల కేంద్రంలోని హైస్కూల్లో శనివారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నియమించుకున్న స్కావెంజర్లకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. టీచర్ కులగణన సర్వేలో పాల్గొన్న ఎన్యుమారే టర్లకు చెల్లించాల్సిన గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించాలని వారి డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా ఎం శంకర్, ఉపాధ్యక్షులుగా సుధాకర్, విజయలక్ష్మి, చిరంజీవి లను ఎన్నుకున్నారు. అలాగే కార్యదర్శులుగా దేవేందర్, ప్రతాప్, సుమలత, రమేష్, జిల్లా కౌన్సిలర్ గా తిరుపతి రెడ్డి, వెంకట్రాం నరసయ్య, బిక్షపతి, వసంతలను, ఆడిట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు చెప్పారు.

# ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి

**భూపాలపల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కోమారి నవీన్ కుమార్, డాక్టర్ ప్రధాన్, డాక్టర్ వంగరి కవిత, భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసి టు ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, కేటీకే 5 ఇంక్లైన్ వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం శ్రీ భక్త మార్కండేయ చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ పూలమాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తవుటం ప్రభాకర్ , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్డగట్ల శ్రీధర్ , రాష్ట్ర కార్యదర్శి గాదె రమేష్ , ఆడెపు సంపత్, రాష్ట్ర నాయకులు వనం విజయ్ కుమార్, అందె మురళి, ముడతనపల్లి ప్రభాకర్, బొద్దుల శంకర్, కూచన కిషన్ ప్రసాద్, సామల శ్రీనివాస్, శేఖర్ నాని ,సంఘం శ్రావణ్ కుమార్ , ఖ్యాతం అనిల్ కుమార్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని పలు మండలాలకు చెందిన మండల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మార్కండేయ జయంతిని పురస్కరించుకొని హాజరైన పద్మశాలి కులస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# చెల్పూర్ లో ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి

**గణపురం ఫిబ్రవరి 01 ప్రభాతవార్త**



మండలంలోని చెల్పూర్ శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దుంప నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు పద్మశాలి సంఘ భవన ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కొత్త వెంకటేశ్వర్లు సాంబమూర్తి దేవాలయం చైర్మన్ రామదాసు ప్రభాకర్ వర్తక సంఘం అధ్యక్షులుపుట్టపాక కిరణ్ ఉపాధ్యక్షులు ముదురుకోళ్ల రమేష్ అందె.రమేష్ బూర ప్రవీణ్.దుంప రమేష్.సామల సుధాకర్. దుంప. రాజు.దుంప. రాజమొగిలి. మండల,సంతోష్ శేలిమల. రాజేందర్. మాచర్ల వెంకటేష్ బూరమల్లికార్జున్ సామల చంద్రయ్య మోత్కూరి రవి మోత్కూరి తిరుపతి,దుంప గణేష్ కూరపాటి బిక్షపతి మాచర్ల నాగరాజు దుంప నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలి

## మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్

## ఆలయ కమిటీ నూతన అధ్యక్షునిగా ఏకుల రాజనర్సు

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

కరీంనగర్ రేకుర్తి పరిధిలోని కంకాలమ్మ, కేతేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్ తెలిపారు. శనివారం మేదరి సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మధిరే రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంకాలమ్మ, కేతేశ్వర ఆలయ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం కరీంనగర్ పట్టణ కమిటీ అధ్యక్షులు ఏకుల రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్యారసాని రమాకాంత్, అదనపు ఎస్పీ నల్లమల రవి లతోపాటు వివిధ జిల్లాల అధ్యక్షులు, జిల్లా బాధ్యులు తదితరులు హాజరయ్యారు. ఆలయ కమిటీ నూతన కార్యవర్గంతో మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జరిగిన శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆలయ కమిటీ నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన ఏకుల రాజనర్సు ను జిల్లా అధ్యక్షులతో పాటు రాష్ట్ర కమిటీ బాధ్యులు, మేదరి సంఘం కుల బంధువులు హాజరై శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అంతకముందు కంకాలమ్మ, కేతేశ్వర ఆలయంలో రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల నాయకులు, కరీంనగర్ పట్టణ కమిటీ నాయకులు, మేదరి కుల సంఘ సభ్యులు అందరూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్ మాట్లాడుతూ..కరీంనగర్ పరిధిలోని రేకుర్తి కంకాలమ్మ, కేతేశ్వర ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని సూచించారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో నిర్వహించే కొటాల, కంకాలమ్మ దేవి జాతర మాదిరిగా రేకుర్తి కంకాలమ్మ, కేతేశ్వర ఆలయ పరిధిలో జాతరను నిర్వహించి మేదరి కులస్తుల ఐక్యతను చాటాలని వారు పిలిపించారు. అదేవిధంగా మేదరి కులస్తులు అభివృద్ధి చెందే విధంగా ఆలయ కమిటీ తోపాటు విభాగాల బాధ్యులు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తుమ్మల శ్రీనివాస్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు సుల్వ కనుకయ్య, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గైని రమేష్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు ప్రతాపగిరి శ్రీనివాస్, సిరిసిల్ల జిల్లా గౌరవ అధ్యక్షులు కొన శ్రీనివాస్, వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరం రాకేష్, ఎమ్మెల్సీ అభ్యర్థి రాపాల రాజు, కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు పిట్టల కనకయ్య, వెంకట నరసయ్య, మధిర రమేష్, వాసం సర్వేశ్వర్, శనిగరం సతీష్, మధిర నాగరాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# నైన్ పాక విద్యార్థుల ప్రతిభ

## అభినందించిన ఉపాధ్యాయులు.

**చిట్యాల, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త :**



ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నైన్ పాక విద్యార్థులు ప్రతిభ వరుసగా మూడు స్థానాలను కైవసం చేసుకుని ప్రభంజనం సృష్టించారు. ప్రథమ స్థానం లో అజయ్, ద్వితీయ స్థానం లో శ్రుతిక, తృతీయ స్థానం లో రమ్య లు బహుమతులను సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అత్యంత ప్రతిభ కనబరిచి, పాఠశాల కీర్తి ప్రతిష్ఠలను చాటిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ రెడ్డి , ఉపాధ్యాయులు, సిఆర్పి తిరుపతి లు అభినందించారు. ఈ విద్యార్థులకు గైడ్ టీచర్ గా ఎస్సీ స్వాతి, పల్లవి , ఉపాధ్యాయులు తీర్చిదిద్దారు.

# వేతన జీవులకు ఊరట

## హర్షం వ్యక్తం చేసిన ఉద్యోగ సంఘాలు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

కేంద్రఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 202526 బడ్జెట్ మధ్య తరగతి, వేతన జీవులకు శుభవార్త గానే భావించాలని టీఎన్జీఓ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూరుగు రవి కుమార్ అభిప్రాయపడ్డారు. రూ. 12 లక్షల ఆదాయం వరకు ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం లేకుండా రిబేట్ ప్రకటించారని, దీంతోపాటు కొత్త ఆదాయపు పన్ను విధానంలో శ్లాబ్లను మార్చారని, దీనికి మరో రూ.75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ కలిపితే రూ.12,75,000 వరకు పన్ను ఉండదని రవికుమార్ తెలిపారు. మధ్య తరగతి ఉద్యోగులకు మేలు చేసిన నిర్మలా సీతారామన్ కు, ప్రధాని నరేంద్ర మోదీ కు కృతజ్ఞతలు తెలియజేశారు. టీఎన్జీఓ యూనియన్ తరుపున ఎన్నో సంవత్సరాలుగా కోరుతున్న ఆదాయ పన్ను రిబేట్ ను నేడు కేంద్రం పెంచడం కొంత ఊరట నిచ్చే అంశమని రవికుమార్ పేర్కొన్నారు. తెలంగాణా కు జాతీయ బిజినెస్ స్కూల్, కాజీపేట కు కో చ్ ఫ్యాక్టరీ లాంటివి బడ్జెట్ లో ఉంటే బాగుండేదని బురుగు రవి కుమార్ అభిప్రాయపడ్డారు.

## బిసి గర్జనను విజయవంతం చేయండి

దంతాలపల్లి,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



బిసి కులగణను నిర్వహించి అన్ని రాజకీయ పక్షాలు 50% రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరి 2న జరిగే భారీ బహిరంగ సభకు ముదిరాజులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని,మండల కేంద్రంలో ముదిరాజ్ రాష్ట్ర అద్యక్షులు నీలం దుర్గేష్ హజరైన సమావేశంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చిల్లా సహాదేవ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...అన్ని రాజకీయ పార్టీలు బిసిలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని,ఈడబ్లుఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ నాయకుల జట్టి చంద్రశేఖర్ అజాద్,జిల్లా అధికార ప్రతినిధి మేడెల్లీ యాకయ్య,మత్స్యశాఖ సహాకార సంఘం చీఫ్ ప్రమోటర్ పిట్టల దనుంజయ్,కార్యదర్శి వెంకటేశ్వర్లు వివిద మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ విద్యా విభాగంలో సునీల్ కు డాక్టరేట్

చిన్నగూడూరు ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన గాడిపెల్లి సునీల్ కు ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టరేట్ పట్టా సాధించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్. కృష్ణంరాజు సునీల్ కుమార్ కీ డాక్టరేట్ ప్రకటించారు. “రిలేషన్షిప్ బిట్వీన్ బాడీ ట్రైప్స్ అండ్ ఫిజికల్ ఫిట్నెస్ వేరియబుల్స్ అమాంగ్ ఇంజనీరింగ్ కాలేజ్ స్టూడెంట్స్ ఇన్ వెస్ట్ తెలంగాణ“ అనే అంశంపై పరిశోధన గ్రంధాన్ని సమర్పించినందుకు డాక్టరేట్ లభించింది. ఉస్మానియా యూనివర్సిటీ మాజీ ఎడ్యుకేషన్ డీన్ సీనియర్ ప్రొఫెసర్. పి. వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో పిహెచ్.డి పూర్తి చేశారు. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గాడిపెల్లి చక్రయ్య భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు సునీల్ కుమార్ ప్రాథమిక విద్య నుంచి పీహెచ్ డి వరకు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో విధ్యను అభ్యసించారు. ప్రస్తుతం జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కాలేజీలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ పరిశోధన పూర్తి చేయడంలో సహకరించిన పిహెచ్డి గైడ్ ప్రో. వెంకట్ రెడ్డి, డిపార్ట్మెంట్ హెడ్, డైరెక్టర్ ప్రో. రాజేష్ కుమార్, ఎడ్యుకేషన్ డీన్ ప్రో.ఎల్.బి. లక్ష్మికాంత్ రాథోడ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్, బిఓఎస్ ఛైర్మన్ ప్రో. బిడ్ల సునీల్ కుమార్, యూనివర్శిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రెటరీ ప్రో.కే. దీప్లా, ప్యానెల్ బోర్డ్ ఎగ్జామినర్స్ డాక్టర్. సిద్ధ జగన్ మోహన్, డాక్టర్. పి. సుప్రీయ, కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, జేఎన్టీయూ మంథని కళాశాల ప్రిన్సిపాల్ సీనియర్ ప్రొఫెసర్. బి. విష్ణువర్ధన్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## స్టాండింగ్ కమిటి సమావేశాన్ని విజయవంతం చేయండి

మహబూబాబాద్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త:

ఈనెల4న మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా కలెక్టరేట్ ఎదుటగల డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్న జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం స్టాండింగ్ కమిటి సమావేశం, నూతన డైరీ ఆవిష్కరణ నిర్వహించనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ అద్యక్షుడు అధికారుల సంఘం జిల్లా అద్యక్షులు మహమ్మద్ రఫి శనివారం ఒక ప్రతికా ప్రకటనలో కోరారు. ఈస్టాండింగ్ కమిటి సమావేశానికి సంఘం రాష్ట్రఅద్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ముఖ్యఅతిధులుగా హాజరుకానున్నారని, అంతేకాకుండా రాష్ట్రప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సహాయఅద్యక్షులు శ్యామ్, రాష్ట్ర ఉపాద్యక్షులు జగన్మోహన్రావు, రాష్ట్రనాయకులు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అద్యక్షులు మహమ్మద్ రఫి, కార్యదర్శి కొప్పుప్రసాద్, జిల్లాలోని అధికారులు, మండల అధికారులు, స్టాండింగ్ సమావేశానికి విధిగా హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## అనంతాద్రిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి సూరేపల్లినంద

### -మర్యాదపూర్వకంగా కలుసుకున్న సివిల్ జడ్జి తిరుపతి

మహబూబాబాద్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త:



మహబూబాబాద్ పట్టణ పరిధిలోని అనంతాద్రి శ్రీస్వయంభూ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద సకుటుంబ సపరివార సమేతంగా తన వ్యక్తిగత పర్యటలో భాగంగా దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా ఆలయంలోని స్వయంభూ వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం.క్రాంతి కుమార్, జిల్లా జుడిషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రసిడెంట్ శ్రీనివాస్, సభ్యులు కలిసి రాష్ట్రహైకోర్డు జడ్జి సూరేపల్లి నందను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఉద్యోగుల యోగసంక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో అమరేందర్, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అద్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్, టిఎస్సిపిఎస్ఈయు రాష్ట్రకార్యదర్శి ఎస్కె ముబీర్అహ్మద్, అసోసియేట్ ప్రసిడెంట్ అహ్మద్ఖాన్, పూస శ్రీనివాస్, వైస్ ప్రసిడెంట్ టి.కె. స్వరూప శివకుమార్, సీనియర్ సూపరింటెండెంట్ శైలజ, సంతోష్, డోలి అనిల్కుమార్, తదితరులున్నారు.

## హైకోర్టు జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లాకలెక్టర్

మహబూబాబాద్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం మహబూబాబాద్ పట్టణానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరిపల్లి నందను జిల్లా కలెక్టర్ అద్వైత్కుమార్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. పట్టణ కేంద్రంలోని డోర్నకల్ రోడ్ లోని ఆర్.సి కన్వెన్షన్లో జిల్లా కలెక్టర్ అద్వైత్కుమార్ సింగ్ హైకోర్టు జడ్జి సూరిపల్లి నందకు పుష్పగుచ్చాలు అందించి మర్యాదపూర్వకంగా కలుసుకొని స్వాగతం పలికారు.

## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ కమిటీ ఎన్నిక

కోల్ బెల్ట్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త

సింగరేణిలో ప్రైవేట్ సెక్యూరిటీ గాడ్స్ ఏఐటీయూసీ అనుబంధ కమిటీ ఎన్నిక శనివారం జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో ప్రైవేట్ సెక్యూరిటీ ఏఐటీయూసీ బ్రాంచ్ అధ్యక్షుడు నూకల చంద్రమోళి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బౌత్ కమలాకర్, గౌరవ అధ్యక్షుడిగా మారం రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు మెరుగు రమేష్, కార్యదర్శిగా వంగ శ్రావణ్, ప్రచార కార్యదర్శిగా తాళ్లపల్లి రాజు, కోశాధికారి పి సతీష్ కుమార్, సహాయ కార్యదర్శిలు జి వేణు, వి సందీప్, కమిటీ సభ్యులు పి భరత్ ఎం రామ్మోహన్, ఏ సంతోష్, డి వినోద్, బి రమేష్, ఎం శ్రీధర్, బి కొమురయ్య, ఏ రాజేందర్, బి రాజబాబు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా అధ్యక్ష కార్యదర్శులు ఎన్నికైన బౌత్ కమలాకర్, వంగ శ్రావణ్ లు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మా ఎన్నికకు సహకరించిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లో నెలకొన్న అనేక సమస్యలపై శక్తి వంచన లేకుండా పనిచేస్తామని అన్నారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మతంగి రాంచెందర్ సెక్యూరిటీ గార్స్ పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా రాజేష్.

బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 1.



బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూక్యా రాజేష్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో విద్యార్థులకు సరైన విద్య,వసతిగృహాలలో నాణ్యమైన ఆహారం దొరికే పరిస్థితి లేదని ఆర్థిక నిధులలో కేవలం 6 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాశాఖకు కేటాయించి తీరని అన్యాయాన్ని చేస్తూ చదువుకునే వారికి విద్యను దూరం చేసే కుట్రని చేస్తున్నాయని మండిపడ్డారు.విద్యాశాఖకు కనీసం 30 నిధులను కేటాయించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా,దేశవ్యాప్తంగా దశలవారీగా రాజీలేని పోరాటాలు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచే వరకు ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు వంశీ, గోపి,రాజ్ కుమార్,మురళి ప్రశాంత్,సురేష్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ కులస్తులు దాతృత్వంకు మారు పేరు

### కమ్మ కులస్తులతో పాటు అందరూ ఎదగాలి

### కమ్మ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్ .ఆర్ .కే ప్రసాద్

మహబూబాబాద్ ఫిబ్రవరి1. ప్రభాత వార్త:

కమ్మ కులస్తులు దాతృత్వం కు మారు పేరు అని, కమ్మ కులస్తులతో పాటు అందరూ ఎదగాలి, అన్ని కులాల అభివృద్ధి కి గాను ప్రతి ఒక్కరు కృషి చేయాలని కమ్మ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్ .ఆర్ .కే ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో శ్రీ సాయి రెసిడెన్సీ లో జరిగిన కమ్మ సంక్షేమ సంఘ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.. కమ్మ సమాజం అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, సమాజంలో సేవా కార్యక్రమాలకు పెద్దపీట వేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మనమందరం రాజకీయాలు అతీతంగా సేవలు చేయాలని, ప్రజల మనన్నలు పొందాలని సూచించారు. కమ్మ కులస్తులు ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ రిజిస్టర్ ఆడాప రవీందర్ రావు, కండపనేని రత్నాకర్ రావు, కల్వకురి చంద్ర శేఖర్ రావు, శ్రీదేవి, జిల్లా గౌరవ అధ్యక్షులు రావూరి మాధవ్ రావు, ప్రధాన కార్యదర్శి నామ సైదులు, కోశాధికారి చల్లగుండ్ల రాజేష్, నున్న రమణ, రావూరి ప్రభాకర్ రావు, ముక్క లక్ష్మణ్ రావు, చిగురుపాటి ఉపేందర్, లెనిన్ బాబు, శేష తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దేవరపెట్టె మహాయాత్ర

తొర్రూరు,ఫిబ్రవరి 01(ప్రభాతవార్త

భారతదేశంలోని సమక్క సారక్క జాతర తర్వాత జరిగే అతిపెద్ద జాతర పెద్దగట్టు జాతర అని పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చీకటాయపాలెం గ్రామం నుండి దేవరపెట్టెను తరలించే మహాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఝాన్సీ రెడ్డి హాజరై పూజకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తండా వంశస్థుల పూజారులతో సంయుక్తంగా కలిసి మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి సూర్యపేట జిల్లాలో జాతర యాదవ కులస్థుల సంసృతి సాంప్రదాయాలతో ఘనంగా నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఈ



జాతర ఈ నెల 16 నుండి 20 తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతర జరిగే ప్రారంభ కార్యక్రమానికి ముందు ఆనావాయితిగా చీకటాయపాలెం గ్రామం నుండి దేవరపెట్టెను తరలించే భాగంగా తొర్రూరు పట్టణ కేంద్రం నుండి మహాయాత్రగా సూర్యపేటకు తీసుకువె ళ్ళడం జరుగుతుం దన్నారు. ఈ జాతరలో గ్రామ తండ వంశస్థులు పూజారులుగా ఉంటారని తెలిపారు. ప్రభుత్వం కూడ జాతరకు అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. తొర్రూరు పెద్దగొల్ల బొమ్మెరబోయిన వెంకన్న యాదవ్, చిన్న వెంకన్న, సధాకర్, మహేష్, తండ సురేష్, రవి ,నాగరాజు, రాజు, రాజేందర్, రాజేష్ యాదవ్, మణి, మనోజ్, అశోక్, యాకేయ్య, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## టిజిఎల్ఏ 711 క్యాలేండర్ ఆవిష్కరణ

నెల్లికుదురు,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టిజిఎల్ఏ 711 క్యాలేండర్ను జిల్లా డిఐఓ మదర్గౌడ్ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంఘం అధ్యక్షులు పొక్కుల సదానందం, కోంరయ్య, ప్రకాష్బాబు, అసంఘం అధ్యక్షులు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కందికొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

## హామాలీ కార్మీకులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఇనుగుర్తి,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



హామాలీ కార్మీకులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని సిపిఎం కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల సదస్సును మండల కార్యదర్శి జల్లే జయరాజన అధ్యక్షతన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ.. కార్మీకులు పోరాడి సాధించుకున్న 44 కార్మీక చట్టాలను కేంద్రం కాలరాస్తుందన్నారు. మూడుపూటల తిండి లేక ఆకలికేకల అర్ధనాదాలతో కార్మీకులు జీవనాన్ని కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం హామాలీ సంఘం మండల సంఘాన్ని ఎన్నుకున్నారు. అద్యక్షులుగా అల్లపు రాములు, కార్యదర్శిగా మాలి జంపయ్య, కోశాధికారిగా పింగిలి శ్రీనుతోపాటు పలువురిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గునిగంటి రాజన్న, మార్తినేని పాపారావు, కార్మీక సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, రాజమౌళి, గోడిసాల వెంకన్న, సంజీవరెడ్డి, బండి సత్యం, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎంపిటీసిలపై తొలి సమావేశం

ఇనుగుర్తి,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



నూతనంగా ఎర్పడ్డ మండలం ఇనుగుర్తికి ఎంపిడిఓ కార్యాలయంలో ఇంచార్జీ ఎంపిడిఓ హరిప్రసాద్ అద్యక్షతన అఖిలపక్ష నాయకులతో శనివారం తొలి సమావే శంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గతంలో నెల్లికుదురు, కేసముద్రం మండలాల నుండి ఇనుగుర్తి మండలంలోని చేర్చిన గ్రామాలతో కలుపుకుని మొత్తం 6ఎంపిటీసి సభ్యులకు అవకాశం ఉందని, 2011 జనాభ లెక్కల ప్రకారం 19780 మంది ఉన్నారని, ఈ క్రమంలో కోమటిపల్లి, ఇనుగుర్తి, చిన్నముప్పారం గ్రామాల్లో అదనంగా ఒకొక్కటి చొప్పున మరో 3 ఎంపిటీసిలను అదనంగా కేటాయించాలని అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఎంపిడిఓకు అఖిలపక్షం నాయకులు వినతిపత్రం అందచేశారు. వివిధ రాజకీయ పక్షాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్షడప్పులు,వేలగొంతుకలను విజయవంతం చేయాలి

దంతాలపల్లి,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణకై లక్షడప్పులు, వేలగొంతుకల సాంస్కృతిక ప్రధర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ మండల అద్యక్షులు పోమారపు లింగయ్య చేతుల మీదుగా గోడపత్రిక, కరపత్రాలను అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 7న ఎస్సీ వర్గీకరణకై హైద్రాబాద్లో నిర్వహించే లక్షడప్పులు, వేయి గొంతుకల సభకు మండల కేంద్రంలో నేడు నిర్వహించే మాదిగల సాంస్కృతిక ప్రధర్శన చేపట్టామన్నారు. మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి మదు, అధికార ప్రతినిధి మిడుతపల్లి సురేందర్, మండల ఉపాధ్యక్షులు మల్లెపాక మాధవన్, మండల సహాయక కార్యదర్శి యాసారపు కమలాకర్, డప్పు కళాకారుల మండల అద్యక్షులు ధర్మారపు సందీప్, ఎమ్మార్పిఎస్ దంతాలపల్లి గ్రామ కమిటీ అద్యక్షులు సోమారపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం : తహశీల్దార్ రాజు

నెల్లికుదురు,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలతో ఉక్కుపాదం మోపుతామని స్దానిక తహశీల్దార్ కోడిచింతల రాజు హెచ్చరించారు. విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని ఆకేరువాగు ఇసుక పరివాహాక ప్రాంతాలైన బ్రాహ్మణకొత్తపల్లి, మునిగలవీడు, రామన్నగూడెం, ఎర్రబెల్లిగూడెం, మేచరాజుపల్లి గ్రామాల్లోని ఆకేరువాగు నుండి ఏలాంటి ఇసుక రవాణా జరుగకుండా నిరోదించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. దానిలో బాగంగా శనివారం బ్రాహ్మణకొత్తపల్లి, మునిగలవీడు ఆకేరువాగు పరిసర ప్రాంతాల్లో రొడ్డుపై ట్రాక్టర్లు పొకుండా లొతైనా కందకాలు తీశామని, ఇవి ఎవ్వరు పూడ్చినా ప్రత్యేక నిఘా విభాగం ద్వార వచ్చిన సమాచారం మేరకు ట్రాక్టర్లు సీజ్ చేయడంతోపాటు యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీంతోపాటు రెవిన్యు సిబ్బంది పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## లక్షడప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

తొర్రూరు,ఫిబ్రవరి01,ప్రభాతవార్త



ఈ నెల 7వ తేదిన హైదరాబాద్లో జరిగే లక్ష డప్పులు వేయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, దళిత రత్న గుండా నర్సయ్యలు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాం వద్ద వాలుపోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఉండబడిన సబ్బండ వర్గాల మద్ధతును కూడగట్టుకొని ఎమ్మార్పీఎస్ మరో ధర్మా పోరాటాన్ని కొనసాగిస్తుందని ఈ పోరాటంలో గెలువడం కొరకు మాదిగ ఉపకులాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎబిసిడి వర్గీకరణ సాధించడం కొరకు ప్రతి ఒక్కరూ హైదరాబాద్కు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, నకిరేకంటి కొమురయ్య, బిక్షపతి, రాయిశెట్టి ఉపేందర్, వెల్పుల వెంకన్న, డాక్టర్ ధర్మారం నాగేయ్య, రాయిశెట్టి వెంకన్న, ఈనపల్లి శ్రీనివాస్, బంధు నారాయణ, తలారి అశోక్, సుధాకర్, నాగరాజు, మల్లేశ్, అనిల్, శ్రీకాంత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

తొర్రూరు,ఫిబ్రవరి 01,ప్రభాతవార్త



బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వద్యాధికారి గుండాల మరళీధర్ అన్నారు. శనివారం చైల్డ్ లైన్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో బాలల భద్రత సామాజిక బాధ్యత అనే అంశంపైఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఫోరం జిల్లా అధ్యక్షులు దొనికెన కుమారస్వామి అధ్యక్షత వహించగా ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్ రెడ్డితో కలిసి డిఎంహెచ్ఓ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలలతో పని చేయించకుండా వారు చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. బాల్యవివాహాలు, మానవఅక్రమ రవాణా అరికట్టేందుకు కృషి చేయాలి అన్నారు. బాల్యం బలంగా, ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందన్నారు. ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ బాలలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. కటుంబ ఆర్థిక పరిస్థితులదృష్ట్యా బాలలు కార్మికులుగా మారుతున్నారని, అటువంటి వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాష్, మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి

నెల్లికుదురు,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



మార్కండేయుడు శివుని అశీస్సులతో చిరంజీవత్వాన్ని పొందిన సద్గుణుడు భక్త మార్కండే యుడని మదనతూర్తి పద్మశాల సంఘం నాయకులు కొప్పు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని మదనతూర్తి గ్రామంలో భక్త మార్కండేయుని జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొప్పు వెంకన్న, అనవతుల వెంకటేశ్వర్లు, కొప్పు శ్రీనివాస్, కర్ణాకర్, లక్ష్మన్, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి ..

### ఎంసిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు మర్రిపెల్లి మొగిలి

*కేసముద్రం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

కేసముద్రం రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 399/1, 349/3 లోని ప్రభుత్వానికి చెందిన సాగు భూములను గతంలో సాగుచేసిన రైతులకు పంపిణీ చేయాలని ఎంపీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు మరిపెల్లి మొగిలి



డిమాండ్ చేశారు. కేసముద్రం తహసీల్దార్ కార్యాలయంలో శనివారం తహసిల్దార్ దామోదర్ కు ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ కేసముద్రం రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 399/1లో ఎ.50.00గుం.లు మరియు సర్వే నెంబరు 349/3లో ఎ.35.00గం.లు మొత్తం ఎ.85 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. ఇట్టి భూమిలో 1994లో తమ పార్టీ తరపున నిరుపేద రైతులు 50 మంది 30 నాగళ్లు పెట్టి దున్నామని చెప్పారు. ఆపై దున్నిన అనంతరం పచ్చజొన్న, ఆముదాల విత్తనాలను వేసి సాగు చేశామని చెప్పారు. మూడు వర్షాకాల సీజన్లలో నువ్వులు, పచ్చజొన్నలు, ఆముదాల పంటలను సాగు చేశామని తెలిపారు. అప్పట్లో అటవీశాఖాధికారులు తమ నాగళ్లు లాక్కెళ్లి తమపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఆ తర్వాత పంటలను సాగు చేయనీయకుండా అడ్డుకున్నట్లు ఆరోపించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అట్టి భూములు అలాగే ఉండిపోయాయని, అయితే మేము సాగు చేసిన భూములు పక్కాగా రెవెన్యూ భూములని అప్పట్లోనే గ్రామసభలో తేలినట్లు చెప్పారు. ఇట్టి భూమిని 1994లో సాగు చేసిన తమకే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉల్లి ప్రతాప్, ఉల్లి రాజేశ్వరరావు, పత్తి సాయిలు, మాదగొని వెంకన్న, ఎండి మైబు, నరసింహులు, దయ్యాల కుమారస్వామి, గణేష్, వినోద్, బిచ్యానాయక్, జవాజి వెంకన్న, పత్తి యాకయ్య, ఎస్.కె బనీషా, బి సూరయ్య, దేవ్లా తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ సాగు భూములను పేదలకు పంపిణీ చేయాలి

## అంతర్జాతీయ సదస్సులో పెనుగొండ ఉపాధ్యాయుడు పరిశోధనా పత్రం ప్రచురితం

*కేసముద్రం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

మండలంలోని పెనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు డా. వి. గురునాథరావు గత నెల 29 నుండి 31 వరకు తమిళనాడులోని చెన్నైలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్నారు. "డిజిటల్ పరివర్తన యుగంలో ఉపాధ్యాయ విద్యలో మార్పును సాధించడానికి సమర్థవంతమైన నిర్వహణ వ్యూహాలు" అనే ప్రధాన అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో ఆయన "డిజిటల్ తరగతుల కోసం ఉపాధ్యాయ సిద్ధతను పెంచడం అధ్యయనం" అనే పరిశోధన పత్రాన్ని ఆన్‌లైన్‌లో ప్రవేశపెట్టారు. ఈ పరిశోధన పత్రం "లీడింగ్ చేంజ్ ఇన్ టీచర్ ఎడ్యుకేష న్ స్ట్రాటజీస్ ఫర్ ఎఫెక్టివ్ మేనేజ్‌మెంట్ ఇన్ ది ఏజ్ ఆఫ్ డిజిటల్ ట్రాన్స్ ఫార్మేషన్" అనే అంతర్జాతీయ పుస్తకంలో ప్రచురితమైంది. ఈ పుస్తకం డిజిటల్ యుగంలో ఉపాధ్యాయుల శిక్షణ, సాంకేతికత వినియోగం, మరియు విద్యా విధానాల మార్పులపై వివరిస్తుంది. ఈ సదస్సులో పాల్గొన్న ఆయనను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ.రవీందర్ రెడ్డి, కేసముద్రం



మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య ,హుస్సేన్, భీముడు ,సత్యం, వెంకటగిరి , మల్లేశం ,శ్రీనివాసరావు, భాగ్యలక్ష్మి భాస్కర్ ,రవికుమార్, కిషన్, విజయ్ చందర్, వీరేందర్ అభినందించారు. ఇప్పటికే గురునాథరావు దేశంలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు నిర్వహించిన పలు జాతీయ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు.

## ఘనంగా మార్కండేయ జయంతి

*కొత్తగూడ ఫిబ్రవరి 01 ప్రభాతవార్త*

పద్మ శాలి ఆరాధ్య దైవం అయిన బక్త మార్కెండేయ జయంతిని



పద్మశాలి కుల బాంధవులు కలిసి శనివారం మండల కేంద్రంలోని కుసుమ రాజన్ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ ఫోటోకు పూలమాలు వేసి, టెంకాయలు కొట్టి, నైవేద్యం పంచిపెట్టి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుసుమ రాజన్ బాబు, ప్రధాన కార్యదర్శి, గుల్లపల్లి శీను, కోశాధికారి కూడా మహేందర్, మాజీ మండల అధ్యక్షుడు పూల యాదగిరి, కార్యవర్గ సభ్యులు సామల నాగరాజు, మెరుగు శీను, వెలదండి డి వేణు, తాటీ శ్రీనివాస్, దిండి రవి, సామల రమేష్, దేవులపల్లి రాజేశ్వర్, వలపదాస్ శ్రీనివాస్,కుసుమ రాజేశ్వరి, మంచిగట్ల రాము తదితరులు

## బావిలో పడి మృతి

*కేసముద్రం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

మండలం లోని ఇంటికన్నె గ్రామానికి చెందిన చలగోల దూడయ్య(50) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది.



చంద్రు తండ నుండి దూడయ్య ఇంటికన్నె కు వస్తున్న క్రమంలో రోడ్డు ప్రక్కన గల బావిలో జారి పడగా, విషయం తెలిసిన వెంటనే గ్రామ మాజీ సర్పంచ్ సరిత భర్త రమేష్ అందుబాటులో ఉన్న క్రేన్ సహాయంతో కరెంట్ సౌకర్యం లేకున్న వ్యక్తుల సహాయంతో బావిలో దిగి దూడయ్య ప్రాణాలు కాపాడాలని పైకి తీసి సిపిఆర్ చేసిన కూడా దూడయ్య ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు తెలిపారు. వ్యవసాయం చేసుకుని జీవిస్తున్న మృతుడు దూడయ్య కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఘనంగా భక్తమార్కండేయ జయంతి వేడుకలు

*నల్లబెల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్కంలో శనివారం భక్తమార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పద్మశాలి సేవా సంఘం స్థలంలో భక్తమార్కండేయ చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తమార్కండేయుడి ఘనతను గుర్తుచేసుకున్నారు. శివభక్తితో మృత్యువును జయించిన గొప్ప వ్యక్తి మార్కండేయుడని, సాక్షాత్తు పరమశివుని చేత కీర్తిపొందిన వాడిగా చరిత్రలోకి ఎక్కిన మహనీయుడు భక్తమార్కండేయుడని వారు గుర్తు చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో రోగులకు పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం సభ్యులు దశరథం, రమేష్, అశోక్, కుమారస్వామి, రాజు, ప్రభాకర్, రాజమౌళి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

*కొత్తగూడ ఫిబ్రవరి 01 ప్రభాత వార్త*

ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండని, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించడం



జరిగింది. ఈ యొక్క కార్యక్రమం విజయవంతం కై ఈరోజు కర్నెగండి గ్రామంలో రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కర్నెగండి గ్రామ పెద్దలు మద్దెల నరసయ్య, అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ మండల నాయకులు మద్దెల వెంకటేశ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూముల సమస్యలను పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, గృహజ్యోతి, గృహలక్ష్మి, రైతురుణమాఫీ తదితర సంక్షేమ పథకాలను పేద ప్రజలకు వర్తింపచేయాలనివారు కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న నేటి వరకు అమలు చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యంగా భావిస్తూ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని వెంటనే నిలిపివేసి సంక్షేమ పథకాల అమలు కోసం తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో బంగారి లక్ష్మణ్, పూర్ణం, పుల్సం సమ్మక్క, మద్దెల పల్లవి, ఈక నర్సక్క, తొలేం భాస్కర్, తోలెం సరోజన, మద్దెల సూరయ్య, మద్దెల కాంతారావు, సమ్మయ్య, పూనెం వినయ్ తదితరులు

## లక్ష డబ్బులు వెయ్యి గొంతులు సభను విజయవంతం చేయాలి ఎమ్మార్పీఎస్

*కొత్తగూడ ఫిబ్రవరి 1 ప్రభాత వార్త*

మండల కేంద్రంలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు ఫిబ్రవరి 7 చలో హైదరాబాద్ విజయవంతం చేయుటకై వాల్ పోస్టర్లు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చింత అనిల్ మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి మానుకోట జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారు పిలుపులో భాగంగా ఫిబ్రవరి 7 చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలో ఉండబడే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మరియు అనుబంధ సంఘాల నాయకులు మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు కవులు డప్పు కళాకారులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాల్గొన్నవారు ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు తీగల ప్రేమ్ సాగర్ మాదిగ గుగ్గిళ్ళ వెంకన్న మాదిగ,బాల్య శంకర్ మాదిగ, మండల కార్యదర్శి మిడతపల్లి విక్రమ్,అధికార ప్రతినిధి తాళ్ల పెల్లి ప్రభాకర్, కోశాధికారి గుడెల్లి రవి, ఎంఆర్పిఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు గుగ్గిళ్ళ వెంకన్న శ్రీను మాదిగ బోడ రవి మాదిగ సౌరం సుధాకర్ జను కిరణ్ మచ్చ సూరయ్య మాదిగ బుడగ జంగాల నాయకులు పస్తం ఎల్లయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు

## మధ్యాహ్నభోజన నిర్వాహణ సక్రమంగా జరుగాలి

## జిల్లా విద్యాశాఖాధికారి మామిడి జ్ఞానేశ్వర్

**నల్లబెల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

ఉపాధ్యాయులు తమ కర్తవ్య నిర్వాహణను సక్రమంగా నిర్వహించాలని అదేవిధంగా సమయపాలన పాటించకున్నట్లయితే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాధికారి మామిడి జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట జిల్లా పరిషత్ సెంకడరి పాఠశాల రుద్రగూడెం జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాల శనిగరం జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. నారక్కపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను తమ సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకొని రాభోయే పరీక్షల్లో ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా రాయడంతో పాటు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన సూచించారు. రుద్రగూడెం ప్రభుత్వ సెకండరి పాఠశాలలో విద్యార్థులను తమ సమస్యలను అడిగి తెలుసుకోగా మధ్యాహ్నభోజనం నాణ్యతతో లేదని విద్యార్థులు జిల్లా అధికారికి తెలుపడంతో సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని మందలించడంతో పాటు మధ్యాహ్నభోజనం నిర్వహించే వ్యక్తులను తొలగించి కొత్తవ్యక్తులతో మధ్యాహ్న భోజనాన్ని అందించే విధంగా చూడాలని ఆదేశించారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో సెలువు పత్రం లేకుండా పాఠశాలకు రాని ఉపాధ్యాయునికి నోటీసును అందించినట్లు ఆయన తెలిపారు. శనిగరం జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో గతంలో పనిచేసిన ప్రధానోపాధ్యాయుడు సుమారు సంవత్సరం న్నర కాలం రికార్డుల నిర్వాహణ సరిగ్గా నిర్వహించకపోగా ప్రస్తుతం పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడికి సరిగా బాధ్యతలు ఇవ్వకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలకు ప్రభుత్వం అభివృద్ధి కోసం పంపిన నిధులను వేరే ఖాతాలోకి మళ్లించి వాటిని బ్యాంకు నుండి తీసుకునే ప్రయత్నాన్ని గుర్తించిన జిల్లా విద్యాధికారి సంబంధిత ఉపాధ్యాయునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఉపాధ్యాయులు మండలంలోని పలు పాఠశాలల్లో సమయ పాలన పాటించకుండా పాఠశాలకు వచ్చిపోవడం జరుగుతుందని తమ దృష్టికి వచ్చిందని అలా సమయ పాలన పాటించిన ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. శనిగరం ప్రాథమిక పాఠశాలలో రికార్డులు తనిఖీ చేసిన జిల్లా అధికారి సంతృప్తి వ్యక్తం చదేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు సమయ పాలన పాటించాలని ఆయన ఆదేశించారు. విధి నిర్వాహణలో నిర్లక్ష్యం వహిస్తే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

**-విద్యాధికారి స్పందించినందుకు ధన్యవాదాలు: ఏబీఎస్ఎఫ్**

గత నాలుగు రోజులుగా ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకుండా విధులకు హాజరువుతున్నారని అదేవిధంగా అక్రమ డిప్యూటేషన్‌లను రద్దు చేయాలని కోరుతూ ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన జిల్లా విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీలు చేపట్టి రికార్డులు తనిఖీ చేయడం హర్షనీయమని ఆయా సంఘాల నాయకులు జిల్లా విద్యాశాఖాధికారి ధన్యవాదాలు తెలియజేశారు.





# రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో ములుగు పోలీసుల పతకాల పంట..

## పోలీస్ క్రీడాకారులను అభినందించిన ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్



**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో ములుగు జిల్లా పోలీసులు పథకాల పంట పండించారు. మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో ములుగు జిల్లా పోలీసులు9 విభాగాల్లో 12 మంది క్రీడాకారులు ఏకంగా 12 పతకాలను సాధించి రికార్డు సృష్టించారు. ఇందులో రెండు బంగారు పతకాలతో పాటు మూడు రజతం, నాలుగు కాంస్యం పతకాలను గెలుచుకున్నారు.

1) 400 మీ. రన్నింగ్(మహిళ) విభాగంలో సరస్వతి బంగారు పతకం,

2) 4..400 మీ. రన్నింగ్ (మహిళ) విభాగంలో అనూష, పూజ లు బంగారు పతకాలు గెలిచారు.

3) రెజ్లింగ్(గ్రీకో రోమన్) విభాగంలో ఆర్ఎస్ఐ రాకేష్ వెండి పతకం,

4) బాస్కెట్ బాల్ విభాగంలో హరీష్ వెండి పతకం,

5) బ్యాడ్మింటన్(మిక్స్ డబుల్స్) విభాగంలో అనిల్ అనూష వెండి పతకం గెలుచుకున్నారు

6) కరాటే విభాగంలో ఆర్ ఐ సంతోష్ కాంస్య పతకం,

7)రెజ్లింగ్ (గ్రీకో రోమన్ ) విభాగంలో ఆర్ఎస్ఐ అశోక్ కాంస్య పతకం,

8) బ్యాడ్మింటన్ (సింగిల్స్) విభాగంలో పిసి అనిల్ కాంస్య పతకం,

9) రెజ్లింగ్ (ఫ్రీ స్టైల్) విభాగంలో ఏ ఆర్ హెచ్ సి అమిత్ కుమార్ సింగ్ కాంస్య పతకం

10) బాక్సింగ్ విభాగంలో పిసి వినోద్ కాంస్య పతకం

11) జూడో విభాగంలో ఏ ఆర్ హెచ్ సి అమిత్ కుమార్ సింగ్ కాంస్య పతకం

12) జూడో విభాగంలో నాగరాజు కాంస్య పతకం లను గెలుచుకొని, రాష్ట్ర పోలీసు పతకాల జాబితాలో కాళేశ్వరం జోన్ ని మూడో స్థానంలో నిలిపి చరిత్ర సృష్టించారు. పతకాలను గెలిచిన 12 మంది పోలీస్ క్రీడాకారులకు ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ అభినందనలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పోలీస్ కానిస్టేబుల్ కన్నెరాజు ప్రతిభ

**ఖానాపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలలో స్విమ్మింగ్ 100 మీటర్స్ బర్‌ప్లై విభాగంలో కాంస్య పథకాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ ఐజి రమేష్‌రెడ్డి చేతుల మీదుగా వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నెరాజు మెడల్‌ను అందుకున్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన స్విమ్మింగ్ 100 మీటర్స్ బటర్‌ప్లై విభాగంలో కాంస్య సాధించినందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝూ(ఐపిఎస్) వరంగల్ పోలీస్ కమీషనరేట్ స్పోర్ట్స్ జట్టు మేనేజర్ ఏసీపీ నాగయ్య, సిమ్మింగ్ ఇంచార్జి ఆర్ఐ (ఎంటివో) శ్రీధర్ పోలీస్ ఉన్నతాధికారులు, క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందించారు.



# శాసనమండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## రాష్ట్ర ముఖ్యఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

## ఫిబ్రవరి3 నుండి 10వరకు నామినేషన్ల స్వీకరణ

## ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఈఓ

**మహబూబాబాద్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త:**



శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్,లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా రాష్ట్రముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, పట్టభద్రుల, టీచర్స్ శాసనమండలి సభ్యుల స్థానానికి, ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియామావలిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24గం., 48గం.,72గం.లలో తీసుకోవాల్సిన చర్యలపై రిపోర్ట్ అందించాలన్నారు. ఫిబ్రవరి3 నుండి 10వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి11న స్క్రూట్నీ, ఫిబ్రవరి13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి27న పోలింగ్ జరుగుతుందని, మార్చి3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్‌లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటర్ ధరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి7లోపు పరిష్కరించాలని సిఈఓ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి27న ఉదయం 8గం.ల నుండి 4గం.ల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంకు ప్రిసైడింగ్ అధికారి, 3పోలింగ్ అధికారులు ఉండేవిధంగా సిబ్బందిని గుర్తించాలని, శాసనమండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించవచ్చన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకుసంబందించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి, వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాఋయుల కలిపి 1000దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఫిబ్రవరి3 నుండి 10వరకు నామినేషన్ ప్రక్రీయ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లా పట్టభద్రులు, టీచర్స్ స్థానాలకు సంబందించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో, ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ టీచరన్స స్థానానికి సంబందించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్‌లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ మాట్లాడుతు జిల్లాలో ఉపాద్యాయులకు సంబందించి 16పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 1658మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబందించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈసమావేశంలో జడ్పిసిఈఓ పురుషోత్తం, ఆర్‌డిఓ కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, సిపిఓ సుబ్బారావు, హెచ్ సెక్షన్ సూపరిండింట్ మదన్‌మోహన్, సంబందించిన అధికారులు, తదితరులున్నారు.

## ఇంచార్జీల పాలనలో ఒరిగిందేమీ లేదు....

### జరిగేది లేదు! నిధులు రావు.... పనులు కావు!

### అదనపు బాధ్యతల ఖర్చు తప్ప

### సోయిలేని పాలన వ్యవస్థ

(పరకాల ప్రభాతవార్త)

సర్పంచ్ పదవీకాలం ముగిసి ఏడాది. జడ్పీటిసి, ఎంపిటిసిల కాల పరిమితి ముగిసి అర్థ సంవత్సరం కావచ్చింది. ఆనాటి నుంచి ఇప్పటికీ, ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారుల పాలనే గ్రామాలకు గతి అయింది. వాళ్ళ పాలనలో ఎలాంటి నిధులు రాకపోవడం సమస్యాత్మక పనులు కూడా చేయకపోవడం గమనార్హం. గ్రామాలలో పంచాయతీలకు కార్యదర్శులే దిక్కు. వాళ్ళు కూడా దిక్కుతోచక బిక్కుబిక్కుమంటున్నారు. ఎప్పటికీ ఎంపిటిసిలు ఉత్సవ విగ్రహాలు మాత్రమే. పదవులు తప్ప వీరు అభివృద్ధి పనులు చేయడానికి నిధులు ఇవ్వకపోవడం, కేవలం మండల సమావేశానికి హాజరుకావడమే వారి పదవి. ఆ అలంకారంతోనే వారున్నారు. వారి పదవీకాలం ముగిసిన తర్వాత నుంచి ఇంచార్జీల ఆధీనంలో పాలన కొనసాగుతోంది. అధికారంలో కొనసాగిన ప్రజాప్రతినిధులు చేయని అభివృద్ధి ఈ ప్రత్యేక అధికారులు చేస్తారా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాది జనవరి 26తో పరకాల పురపాలక సంఘం కౌన్సిలర్ ల పదవీకాలం సమాప్తమయింది. ఇక్కడ కూడా ప్రత్యేకాధికారి పాలన నెలకొంది. దశాబ్దాలుగా సమస్యలతో సతమతమవుతున్న కాలనీలు చాలా ఉన్నాయి. ప్రత్యేకాధికారులు శ్రద్ధ తీసుకుని ఆ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రధానంగా లోతట్టు ప్రాంతాలలో ఏండ్లుగా సమస్యలు పేరుకుపోయాయి. మమతా నగర్ లోని లోతట్టు ప్రాంతంలో వర్షపునీరు నిలిచి నిలిచి తుంగ, తుప్పలు పెరిగిపోయాయి. ఆ ప్రాంత వాసులు నడిచే దారిని మూసివేశాయి. పత్రికలు, మీడియాలు ఒకవైపు అధికారుల దృష్టికి, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చినా లంచాలకు మరిగినోళ్లు కరుగుతారా? అన్న చందంగా పదవులు, విధులు నిర్వహిస్తున్నారు. ప్రజల సొమ్ముతో బతుకుతున్న అధికారులు ప్రజల బాగోగులు చూడాల్సిన అవసరం లేదా? యథా (బీఆర్ఎస్) రాజా తథా ప్రజ అన్న చందంగా గాకుండా ప్రత్యేక అధికారులైన మమతా నగర్ వాసులకు కనీసం దారి అయినా ఏర్పాటు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## మాదిగల యుద్ధభేరి జయప్రదం చేయండి

వేలేరు ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మనోజ్ కుమార్ ఎమ్మార్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ నేతృత్వంలో అణగారిన వర్గాలైన బలుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు హస్నకొండ మనోజ్ కుమార్ అన్నారు శనివారం వేలేరు మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఎం ఎస్ టి వేలేరు మండల అధ్యక్షుడు కనకం రాజయ్య ఆధ్వర్యంలో లక్షల వేల గొంతుకల పోస్టర్ను



ఆవిష్కరించడం భాగంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాల కాలంలో ఎంతోమంది అనగారిన పలుకు బలహీన వర్గాలకు ఆరోగ్యశ్రీ ఒంటరి మహిళ వితంతువులకు వికలాంగులకు పెన్షన్ సౌకర్యం వస్తుందంటే కేవలం మంద మాదిగ కృష్ణ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతోనే సాధ్యమైందని గుర్తు చేశారు నేడు మాదిగ ఉపకులాల వర్గీకరణకు సుప్రీంకోర్టు అంగీకరించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశంలో ఎవ్వరూ వర్గీకరణ చేయకముందే ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పి వర్గీకరణ చేయకుండా మాలలకు అనుగుణంగా వ్యవహరిస్తున్న కాలయాపన చేస్తూ నా సందర్భంగా ఈనెల ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరిగిన లక్ష డబ్బులు వేయికొంతుకలో మహాయుద్ధ భేరిని విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మనోజ్ కుమార్ ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కనకం రాజయ్య బట్టు ధర్మేందర్ కనుక సాంబరాజు హరీష్ జోగుల మల్లయ్య దిలీప్ బుజెందర్ రాజయ్య రాకేష్ కొండయ్య నవీన్ మోతె మనోజ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

### ఏ ఐ సి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ పాండురంగ చారి

ఫిబ్రవరి 1, ప్రభాతవార్త బాలసముద్రం :

ది 0102 2025న శనివారం ఏఐసిటియు వరంగల్, హనుమకొండ జిల్లాల జనరల్ బాడీ సమావేశం ఏ ఐ సి టి యు వరంగల్ జిల్లా కార్యదర్శి జగదీశ్వర్ అధ్యక్షతన ఒంకార్ భవన్ అండర్ బ్రిడ్జి వద్ద జరిగింది. ఈ సమావేశం కి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐసిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ పాండురంగ చారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక విధానాలైన 44 లేబర్ కోడ్ లను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ తప్పుడు విధానాలను ఏఐసిటియు కార్మికులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అసంఘటిత కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికులకు ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును ప్రైవేటీకరణ చేయటాన్ని ఉపసంహరించుకోవాలి. రాష్ట్రప్రభుత్వం ఖాళీగా ఉన్న ఏ ఎల్ వో, ఏ సి ఎల్, డీసీఎల్, జే సి ఎల్ ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలి. అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి, అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి. వెల్ఫేర్ బోర్డును ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పకుండా ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐసిటియు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్రా ప్రతాప్, జిల్లా ఇంచార్జ్ గోనె కుమార్ స్వామి, వరంగల్ జిల్లా ఏ ఐ సి టి యు అధ్యక్షులు ఎండి మాసూక్, ఏ ఐ సి టి యు హనుమకొండ జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాసరావు, అధ్యక్షులు మంద భద్రయ్య, ఏఐసిటియు కోశాధికారి కూతురు ఇంద్రారెడ్డి, కమిటీ సభ్యులు మట్టెద మొగిలి, ఎన్ రవి, ఐతం నగేష్, మాలి ప్రభాకర్, అప్పనపురి నరసయ్య, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాలకు సమన్యాయం చేసే బడ్జెట్

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్

పరకాల ఫిబ్రవరి 1( ప్రభాత వార్త )

పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి బాటలు వేస్తూనే.. అన్ని వర్గాలకు సమన్యాయం చేసే బడ్జెట్ అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్ ఒక ప్రకటనలో అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేలా రూపొందించిన బడ్జెట్ అని అన్నారు. వ్యక్తిగత ఇన్ కమ్ టాక్స్ పరిధిని 12 లక్షలకు పెంచడం చాలా పెద్ద నిర్ణయమని తెలిపారు. ఒకవక్క దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తూనే అన్ని రంగాలకు సమ ప్రాధాన్యమిస్తూ నిధులు కేటాయించడం అభినందనీయమని అన్నారు. దేశంలోని సగటు వేతన జీవికి లబ్ధి చేకూరేలా 12 లక్షల ఆదాయం పన్ను మినహాయింపు గొప్ప విషయమని అన్నారు. ఈ నిర్ణయంతో 75 శాతం ఉద్యోగులకు ఊరట లభిస్తుందని అన్నారు. నిర్మలమ్మ బడ్జెట్లో వ్యవసాయానికి విద్యకు ఆరోగ్యానికి అత్యధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు వ్యవసాయానికి 1.71 లక్షల కోట్లు, విద్యకు1.28 లక్షల



కోట్లు, ఆరోగ్యానికి 98 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి యువతకు పెద్దపీట వేస్తూ పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తూ అనేక సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. యువత పారిశ్రామిక రంగం వైపు అడుగులేస్తూ దినదిన అభివృద్ధి చెందుతూ ప్రపంచానికి సవాల్ విసురుతూ భారత దేశంలో పారిశ్రామిక రంగంలో ముందు దూసుకెళ్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ధన్యవాదములు తెలిపారు. ధాన్య కృషి యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు పరిధిని 3 లక్షల నుంచి 5 లక్షల వరకు పెంచడం రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని అన్నారు.

## కమ్మేసిన మంచు దుప్పటి

(పరకాల ప్రభాత వార్త )

పరకాల పట్టణాన్ని పొగ మంచు కమ్మేసింది. శనివారం తెల్లవారుజాము నుంచే పట్టణం, పరిసర గ్రామాలు, పైర్లు శ్వేతవర్ణమైన మంచుతెరలతో కనిపించకుండా పోయాయి. పల్లెలన్నీ పూర్తిగా మంచుగుప్పిట్లోకి చేరిపోయాయి. ఉదయం 10 దాటిన తర్వాత కూడా మంచుతెరలు వీడలేదు. పొగ మంచు పట్టణ వాసులను కనువిందు చేసింది. చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తనివితీరా ఆస్వాదించారు. రోడ్లు, ఖాళీ ప్రదేశాలు, పంట పొలాలు ఎటుచూసినా పొగ మంచు దట్టంగా పరుచుకోవడంతో రోడ్లు పూర్తిగా మసక బారిపోయాయి. పర్యవసానంగా వాహనదారులు వెళ్లడానికి లైట్లు వేసుకొని వెళ్లాల్సి వచ్చింది. రోడ్లమీద ఎదురుగా వచ్చే వాహనాలు సరిగ్గా కనిపించకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి.



## ప్రజలను మోసం చేయడంలో కేసీఆర్ దిట్ట

### బిఆర్ఎస్ నాయకులవి శవ రాజకీయాలు

### స్థానిక ఎన్నికల్లో తుడిచిపెట్టుకుపోవడం ఖాయం

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల ఫిబ్రవరి 1 (ప్రభాత వార్త )

ప్రజలను మోసం చేయడంలో కేసీఆర్ దిట్ట అని, ఫాంహౌస్ లో కూర్చుని జనాలను ఇంకా ఎలా మోసం చేయాలా అని ఆలోచిస్తున్నాడని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ఫాం హౌస్లో కూర్చొని ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. స్థానిక సంస్థల్లో ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరికే పరిస్థితి లేకపోవడంతో కేసీఆర్ అభ్యర్థుల కోసం ఇటువంటి ఆర్భాటపు మాటలు మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రజలు ఫాం హౌస్ పాలన.. గడీల పాలన కోరుకోవడం లేదని, ప్రజా పాలన, ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారని స్పష్టం చేశారు.పదేళ్ల కేసీఆర్ పాలనలో సాధించలేని ప్రగతిని, కాంగ్రెస్ ఏడాది పాలనలో సాధించిందన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు గద్దెదింపినా, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటూ దక్కకపోయినా గుణపాఠం నేర్వని కేసీఆర్ ఫాం హౌస్లో పగటి కలలు కంటున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ధనిక రాష్ట్రమంటూ అప్పుల పాలు చేశారన్నారు. అయినా అధైర్యపడకుండా ఏడాదికి రూ.12000 రైతుభరోసా ఇవ్వాలని జనవరి 26న ప్రారంభించి,మార్చి 31లోపు అకౌంట్లలో వేస్తామన్నారు. కెసిఆర్ దళితులకు మూడెకరాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అంటూ ఎగ్గొట్టారన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో 50 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేయడం కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయినా.. ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరికి బోనస్, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే అని చెప్పారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనతో రేషన్ కార్డుల కోసం నిరుపేదలు ఎదురుచూస్తే పట్టించుకోని కేసీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తుంటే తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధితో బీఆర్ఎస్ ఉనికికే ప్రమాదం ఏర్పడడంతో, రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకి అభ్యర్థులే కరువైన నేపథ్యంలో ఆయన కాంగ్రెస్ పై అవాకులు చెవాకులు పలుకుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తక్కల్లపల్లి స్వర్ణలత, మాజీ జెడ్పీటిసి పాడి కల్పనాదేవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, నాయకులు బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# హసన్ పర్తి లో భక్త మార్కండేయ జయంతి వేడుకలు

*హసన్ పర్తి, జనవరి 01,(ప్రభాతవార్త).*

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్‌పర్తి శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం లో మార్కండేయ స్వామి జయంతి



వేడుకలను పద్మ శాలి కులస్తులు శనివారం గణంగా నిర్వహించుకున్నారు. సందర్భంగా స్వామి వారికి ఉదయం నుంచి ప్రత్యేక అలంకారులు చేసి, పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లోడివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, 66వ డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, పార్టీ సీనియర్ నాయకులు, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు కేదాసి రాకేష్, మాజీ అధ్యక్షుడు దికొండ బిక్షపతి, సత్యూరి సంతోష్, కేదాసి వెంకటేశ్వర్లు, చెన్నూరు శ్రీనివాస్ ,చేరాలు రవీందర్,దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# బిసి యుద్ధభేరీ కి సైకిల్ యా త్ర

## ప్రారంభించిన కార్పొరేటర్ రజిత. హసన్ పర్తి,

*జనవరి 01,(ప్రభాతవార్త).*

గత నెల 19న హైదరాబాద్ లో ప్రారంభమైన బి. సి రాజకీయ యుద్ధభేరి సైకిల్ యాత్ర శుక్రవారం భీమారం చేరుకుంది. భీమారం చేరుకున్న బి. సి నాయకుల కు కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు డీవిఆర్ గార్డెన్లో ఆశ్రయం కల్పించి, వారికి కావలిసిన వసతి ని ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం ఈ సైకిల్ ర్యాలీ కి కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్



మాట్లాడుతూ బీసీ రాజకీయ గర్జనకు జిల్లాలోని వివిధ మండలాలతో పాటు ప్రతి ఒక్క గ్రామం నుండి బీసీలు ఆదివారం జరగబోయే బీసీ రాజకీయ యుద్ధభేరి కు తరలి రావాలని, వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీ రాజకీయ యుద్ధ బేరి కోసం గత నెల హైదరాబాదులో బయలుదేరి ఈ సైకిల్ ర్యాలీ తో పలు జిల్లాలలోని గ్రామ గ్రామాన బిసి ఉద్యమాన్ని తీసుకెళ్లేందుకు పోరాటం చేస్తున్న బీసీ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేశిని వీరాస్వామి, జక్కుల విజయ్ కుమార్,కొడారి కుమార్,జక్కుల శాంతన్,భైరబోయిన శ్రవణ్,చింతల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణకు పద్మశ్రీ రావడం మాదిగ జాతికి గర్వకారణం

## మాదిగ జర్నలిస్టులఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్

*పరకాల ఫిబ్రవరి 1 (ప్రభాత వార్త )*

కేంద్ర అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను వరించడం యావత్తు మాదిగ జాతికే గర్వకారణమని మాదిగ తెలంగాణ జర్నలిస్టులఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం కోసం,ఏబిసిడి వర్గీకరణ కోసం జాతి కోసం 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు కి ఈ గౌరవం దక్కడం మాదిగ జాతి గర్వించదగిన విషయం అని కొనియాడారు.మంద



కృష్ణ మాదిగ వికలాంగులు, వృద్ధులు, వితంతులు,చిన్నపిల్లల గుండెజబ్బుల కోసం, సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం పోరాటం చేశారని, మంద కృష్ణ మాదిగ చేసిన సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి మాదిగల తరుపున కొడపాక భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కాడబోయిన లింగ య్య

*ఐనవోలు,(ప్రభాతవా ర్త)*

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వివిధ స్థాయిల్లో పని చేస్తున్న వా రందరికీ ప్రభుత్వం జీతాలు చెల్లిం చాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కాడబోయిన లింగ య్యప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శని వారం మండల కేంద్రంలో విలేకరు లతో మాట్లాడుతూ గత 19 సంవ త్సరాలుగా మహాత్మా గాంధీ జా తీయ గ్రామీణ ఉపాధి హామీ ప థకంలో వివిధ క్యాడర్ ల్లో అధనపు కార్యక్రమ అధికారి,ఇంజనీరింగ్ క న్సల్టెంట్,టెక్నికల్ అసిస్టెంట్, కం ప్యూటర్ ఆపరేటర్లు,రాష్ట్ర వ్యా ప్తంగా 4000 జిల్లాలో 180 మం దలంలో పని చేస్తున్నారు.గ్రా మాలలో ఫీల్డ్ అసిస్టెంట్స్ ,జిల్లా స్థాయిలో హెచ్ఆర్ మేనేజర్, ప్లాంటేషన్ మేనేజర్,డిబిటి,రాష్ట్ర స్థాయిలో ప్రోగ్రామ్ మేనేజర్లు,టెక్ని కల్ వింగ్,క్వాలిటీ కంట్రోల్ వింగ్ వారు పని పనిచేస్తుంటారన్నా రు.ఎన్నడు లేని విధంగా గత మూడు నెలలుగా జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న జీతాలు వేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.టార్గెట్స్ ఇస్తు పూర్తి చేయాలని ఒత్తిడి పెంచుతున్నా ర న్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫోర్ స్కీములు,ఆత్మీయ భరోసా కింద భూమి లేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలు అందించే కార్యక్రమం సంక్రాంతి పండుగ రోజులను కు టుంబంతో గడపకుండా,పగలనకా, రాత్రంతా ఆత్మీయ భరోసా అప్లి కేషన్ డాటా ఎంట్రీ చేసి పూర్తి చే స్తున్నా కనికరం లేకుండా ఒత్తిడి చేస్తు పనులు వారితో పనులు చేస్తున్నారన్నారు.వారికి మూడు నెల నుండి జీతాలు ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు.జీతాలు వెంటనే చెల్లించాలని అలాగే వారికిచ్చిన మాట ప్రకారం పే స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశా రు. లేని యెడల వారిని సమీకరం చి ఆందోళన చేస్తామని హెచ్చరిం చారు.మండల కమిటీ సభ్యులు కొం కల నారాయణ రెడ్డి,మడిగే నాగ రాజు ,జన్నపురెడ్డి,సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు



# వైభవంగా శ్రీ శివ భక్త మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలు

*ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త బాలసముద్రం :*

పద్మశాలి పరపతి సంఘం కొత్తూరు ఆధ్వర్యంలో శ్రీ శివభక్త మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలను కొత్తూరు పోచమ్మ గుడి ఆల యంలో నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్ పూజా కార్యక్రమం నిర్వహించారు ,పద్మశాలీయుల ఆరాధ్య దైవం శ్రీ శివ భక్త మార్కండేయ మహర్షి. మృకుండ మహర్షిమరుద్వతి దంపతుల ముద్దుల తనయుడు, మృకుండ మహర్షి తనయుడు కావున అతనికి మార్కండేయుడు అని నామకరణం చేసినారు. సప్తమహా ఋషుల దీవెనలు పొంది బాల మార్కండేయునిగా యముని జయించి శివుని ఆశీస్సులతో చిరంజీవిత్వాన్ని పొందిన సద్గుణుడు శ్రీ మార్కండేయుడు అలాంటి మహానుభావుని వంశము అయిన పద్మశాలీలు చేనేత ద్వారా ప్రపంచానికి వస్త్రానందించిన పద్మశాలీలు ,మాన సంరక్షకులం. కావున భక్త మార్కండే జయంతి పర్వదినం సందర్భంగా ప్రపంచ మానవాళి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ పూజా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పద్మశాలి పరపతి సంఘం కొత్తూరు అధ్యక్షుడు తౌటం విజేందర్, ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్ , కోశాధికారి బింగి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు చిప్ప మురళి ,బింగి చంద్రశేఖర్ , పాశికంటి సుధాకర్ ,రామ వెంకటయ్య, సహాయ కార్యదర్శులు తౌటం ఆనందం ,బింగి సురేష్, మరియు కార్యవర్గ సభ్యులు బింగి అనిల్ కుమార్ ,కొక్కుల కృష్ణవేణి తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి


## 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి

## ఫిబ్రవరి 5 దేశవ్యాపిత నిరసన లో ఆర్టీసీ కార్మికులు పాల్గొనాలి

## టీ జ ఎస్ ఆర్టీసీ ఎస్డబ్ల్యుఎఫ్, టీ జ ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యు, లు పిలుపు

*ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త బాలసముద్రం :*

భారతదేశం లో కార్మిక వర్గ పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాల ను రద్దు చేసి 4 లేబర్ కోడ్ ల రూపంలో 2025 ఏప్రిల్ నుండి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఈ ప్రయత్నాల ను నిరసిస్తూ 2025 ఫిబ్రవరి 5 న దేశ వ్యాపతంగా నిరసన కార్యక్రమాలు జరపాలని, లేబర్ కోడ్ పేపర్స్ ను, కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మలు దగ్ధం చేయాలని,దేశ కార్మికవర్గం సమ్మె తో సహా అన్నిరకాల పోరాటాలకు సిద్ధంకావాలని దేశం లోని 10 జాతీయ కార్మిక సంఘాలు పిలుపును7 ఇచ్చాయి .ఆ పిలుపును కిసాన్ సంయుక్త మోర్చా మద్దతు పలికింది. ఆ పిలుపు తెలంగాణ రాష్ట్రం లో ను 6 అమలు చేయాలని జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఆర్టీసీ కార్మిక సంఘాలు అన్ని కూడా ఫిబ్రవరి 5 న జరిగే దేశ వ్యాపిత నిరసన దినం లో పాల్గొని లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా గొంతు ఎత్తడం అవసరం అని ఎస్ డబ్ల్యు భావించి, ఆ మేరకు ఫిబ్రవరి 1 హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో సాయంత్రం 5 గంటలకు సమావేశం ఏర్పాటు చేసింది. ఆ సమావేశం ఆహ్వానాన్ని సామాజిక మాధ్యమం ద్వారా పంపడమే కాకుండా, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వ్యక్తిగతంగా అందరికి ఫోన్ ద్వారా కూడా సంప్రదించి, అందరిని ఆ సమావేశం కు రావాల్సిం ది గా కోరాము.ఆ సమావేశం కు టీజీఎస్ఆర్టిసి స్టాఫ్ వర్కర్స్ యూనియన్ ( ఐ ఎన్ టి యు సి ) ప్రతినిధులు రాజిరెడ్డి, గోపాల్ లు మాత్రమే హాజరు అయ్యారు. ఫిబ్రవరి 5 న ఎస్ డబ్ల్యు ఎఫ్, ఎస్ డబ్ల్యు ల ఆధ్వర్యంలో " జాతీయ నిరసన దినం " పాటించాలని, ముద్రించిన డిమాండ్ బ్యాడ్జెస్ ను ధరించి ఆ రోజున డ్యూటీ లకు హాజరు కావాలని కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాము. ఎస్ డబ్ల్యు ఎఫ్ ఎస్ డబ్ల్యు ల అన్ని స్థాయి కమిటీ లు, నాయకులు సమన్వయం చేసుకొని ఈ జాతీయ నిరసన దినం జయప్రదం చేయాలని ఎస్ డబ్ల్యు ఎఫ్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు, ఎస్ డబ్ల్యు (ఐ ఎన్ టి యు సి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాజి రెడ్డి లు విజ్ఞప్తి చేసారు."జాతీయ నిరసన దినం " కు పిలుపు ఇచ్చిన జాతీయ కార్మిక సంఘాల కు అనుబంధంగా ఆర్టీసీ లో పని చేస్తున్న కార్మిక సంఘాలు, అలాగే స్వతంత్ర సంఘాలు కూడా జాతీయ నిరసన దినం లో పాల్గొని కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుకు జరిగే పోరాటం లో ఆర్టీసీ కార్మికులను కూడా భాగ స్వామ్యం చేయాలని వి ఎస్ రావు, రాజి రెడ్డి లు విజ్ఞప్తి చేసారు.



# శాయంపేట లో భక్త మార్కండేయ జయంతి వేడుక.

*శాయంపేట,జనవరి 1,(ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం లో మార్కండేయ స్వామి జయంతి వేడుకలను పద్మ శాలి కులస్తులు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మార్త రాజకుమార్,అర్చకులు మార్త పవన్ కుమార్, వంగరి సుధీర్ లు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ వేడుకలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి బుజ్జన్న,మండల మాజీ ప్రజా ప్రతినిధులు బసాని చంద్రప్రకాష్ , చల్లా చక్రపాణి, పోలెపెల్లి శ్రీనివాస్ రెడ్డి, అబ్బు ప్రకాష్ రెడ్డి, చిందం రవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వేలేరు మండల కేంద్రంలోని కొత్త సిసి రోడ్లు

### ప్రారంభించిన వేలేరు మండలం మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్

వేలేరు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త.

వేరే గ్రామానికి చెందిన 8వ వార్డు స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారి చొరవతో ఎస్డిఎఫ్ నిధుల నుంచి 5 లక్షల రూపాయల



నిధులను సిసి రోడ్లకు మంజూరు చేయగా ఆ పనులను ఈరోజు వేలేరు మండలంలోని మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్ టెంకాయ కొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వరంగల్ ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి సంపత్ మండల సమన్వయ కమిటీ సభ్యులు మూరవత్ లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అత్తిన రాజేందర్, నియోజకవర్గ కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అపరిశుభ్ర హోటల్లకు జరిమానాలు

### రెండు హోటల్ లకు రూ.60 వేల పెనాల్టీ విధింపు...

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

అపరిశుభ్ర పరిస్థితుల్లో హోటల్స్ నిర్వహిస్తున్న నిర్వాహకులకు రూ. 60 వేలు పెనాల్టీ విధించినట్లు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా. రాజారెడ్డి తెలిపారు. శనివారం వరంగల్ లోని పలు హోటళ్లపై ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే యూ సి రెండవ గేటు సమీపంలో గల కనకయ్య హోటల్, రెడ్డి హోటల్ ల నిర్వాహకులు సరియైన హైజీన్ పద్ధతులు పాటించడం లేదని ఫిర్యాదులు అందాయని, ఈ నేపథ్యంలో శనివారం ఆకస్మికంగా ఆ హోటల్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని, వంట గది మూత్రశాలల నిర్వహణ సరిగా లేదని వర్కర్ లకు పి పి ఈ కిట్లు లేవని, ఫైర్ సేఫ్టీ లేదని, హోటల్ ఆవరణ అపరిశుభ్రత తో ఉందని, డ్రైన్ ఔట్ లెట్ సరిగా లేదని జాలీ అమర్చలేదని, హోటల్ వ్యర్థాలు నేరు గా డ్రైన్ లోకి వదలడం తదితర కారణాలను గుర్తించడం జరిగిందని గుర్తించామని నిబంధనల ఉల్లంఘనల దృష్ట్యా కమిషనర్ ఆదేశాల మేరకు కనకయ్య హోటల్ కు రూ.50 వేలు రెడ్డి హోటల్ కు రూ.10 వేలు పెనాల్టీ విధించడం జరిగిందని అన్నారు. నగర పరిధి లోని హోటల్ నిర్వాహకులు ఆరోగ్యకర వాతావరణం లో హోటల్స్ నిర్వహించాలని లేనట్లయితే నిబంధనల మేరకు జరిమానాలు విధింపుతో పాటు సీజ్ చేసే అధికారం బల్దియా కు ఉందని సి ఏం హెచ్ ఓ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ నరేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు గోల్కొండ శ్రీను అనిల్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

భీమదేవరపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:

"చలో హైదరాబాద్"గోడపత్రికను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. శనివారం రోజున ముల్కనూర్ ప్రజా గ్రంథాలయ ఆవరణలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ ఇంచార్జ్ మాట్ల వెంకట్ స్వామి



ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు హాజరై పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ" లక్ష డబ్బులు వేల గొంతుకలు"ఈనెల 7న హైదరాబాదులో జరిగే కార్యక్రమాన్ని దళితులు హాజరై విజయవంత చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఎస్సీ ఉపకులాల వర్గీకరణ కోసం పోరాడుతున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కు మద్దతు ఇవ్వాలని ఎస్సి ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణి కుంట్ల బిక్షపతి ఖండే సుధాకర్ మాడుగుల వీరస్వామి మాడుగుల పోచయ్య కుమారస్వామి తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

## బదిలీపై వచ్చిన ఎస్సై ని కలిసిన పొన్నం యువసేన అధ్యక్షులు...టి. రమేష్

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ హౌస్ అధికారి గా బదిలీపై వచ్చిన ప్రవీణ్ కుమార్ నీ మర్యాద పూర్వంకంగా కలిసి శాలువా తోసన్మానించిన పొన్నం యువసేన అధ్యక్షులు నెతగ్గెల్లపల్లి రమేష్ .అనంతరం మృతి చెందిన కుటుంబాలను సందర్శించిచి సానుభూతి వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ నాగరాజు భువనగిరి స్వామి చల్లూరి వేణు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు చిలు ముల వినోద్ కుమార్ పాల్గొన్నారు

## రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థికసాయం

నర్మెట,ఫిబ్రవరి1 ప్రభాతవార్త :

నర్మెటమండలంలోని ఇసుకబాయితండాకు చెందిన ఎస్టీసెల్ మండల



అధ్యక్షుడు రాజ్‌కుమార్ శుక్రవారంరోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయపడగా హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈసందర్భంగా చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ ఆసుపత్రికి వెళ్లి రాజ్‌కుమార్‌ను పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు చెవుల పరశురాములు, మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి బాలచందర్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి జయరాం, జడలరమేష్, వెంకట్‌రాములు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం

నర్మెట, ఫిబ్రవరి1 ప్రభాతవార్త :

నర్మెట మండలకేంద్రంలోని కాశీవిశ్వనాథ ఆలయఅభివృద్ది కోసం నర్మెట్ట గ్రామానికి చెందిన దేవలపెల్లి లక్ష్మయ్య-లచ్చుమ్మ జ్ఞాపకార్థం వారిచిన్నకుమారుడు కోడలు హరిప్రియ- దామోదర్ లు ఆలయకమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి కి ఒకలక్ష 116 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంగిటి అంజయ్య, దేవులపల్లి, భాగ్యలక్ష్మీ, ప్రజ్ఞాపురంశ్రీధర్, కొండబాలయ్య కల్లూరి రాజు, గణేష్, ఐలయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల మహా యుద్ధభేరిని విజయవంతం చేయండి.

### ఎమ్మార్పీఎస్ మండల స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముఖేష్ మాదిగ.

శాయంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :

ఎమ్మార్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ నేతృత్వంలో అణగారిన వర్గాలకు న్యాయం చేగురుతోందని ఎమ్మార్పీఎస్ మండల స్టీరింగ్ కమిటీ



చైర్మన్ ముక్కెర ముఖేష్ మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి భాస్కర్ మాదిగ ఆధ్వర్యంలో లక్షల డబ్బులు, వేల గొంతుకల వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖేష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 ఏండ్ల కాలంలో ఎంతోమంది అనగారిణ బడుగు బలహీన వర్గాలకు ఆరోగ్యశ్రీ, ఒంటరి మహిళ, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ సౌకర్యం వస్తుందంటే కేవలం కృష్ణ మాదిగ 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటంతోనే సాధ్యమైందని వెల్లడించారు. మాదిగ ఉపకులాల వర్గీకరణకు సుప్రీంకోర్టు అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశంలో ఎవ్వరూ వర్గీకరణ చేయకముందే ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పి వర్గీకరణ చేయకుండా మాలలకు అనుగుణంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తున్న సందర్భంగా ఈనెల 7న హైదరాబాద్ లో జరగబోయే లక్ష డబ్బులు, వేల కొంతుకల మాదిగల మహాయుధ భేరిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్ మాదిగ, అరికెల్ల దేవయ్య మాదిగ, మారెపల్లి నందం ,హరికెళ్ల ప్రసాద్, పసుల ప్రవీణ్ కుమార్, దైనంపల్లి పాపయ్య, మారపల్లి మోహన్, రంగు బాబు, తల్లి దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు గజ్జి శంకర్, సుభాష్, మాదిగలు పాల్గొన్నారు.

## బీసీ యుద్ధభేరి కి మద్దతుగా 2500 బైకులతో ర్యాలీ

### కాజీపేట నుంచి వరంగల్ వరకు కొనసాగిన ర్యాలీ

### మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మూగల కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ఫిబ్రవరి 1, ప్రభాతవార్త బాలసముద్రం :

ఓ బీసీ సోదరా ఇక మేలుకో నీ రాజ్యం ఎలుకో నినాదాలు ఆనాడు తెలంగాణ ఉద్యమం ఏ విధంగా జరిగిందో నేడు వరంగల్ లో బిసి ఉద్యమం జరుగుతుందని, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి బీసీ నేత సంగం రెడ్డి సుందర్ రాజ్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కాజీపేట రైల్వే స్టేషన్ లో బిసి రాజకీయ యుద్ధభేరి మద్దతుగా 2500 బైకులతో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీచర్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి బీసీ నేత సంఘం రెడ్డి సుందరరాజ్ యాదవ్, పైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్, హాజరై బీసీ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభకు లక్షలాదిమంది బీసీలు తరలి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అన్ని కుల సంఘాల నాయకులు వారి వారి కుల వృత్తులతో బీసీ సభకు తరలి వస్తున్నారు. సభ ఏర్పాట్లు పూర్తయ్యాయని సభకు తరలివస్తున్న బీసీలకు అన్ని సదుపాయాలు సమకూర్చామన్నారు. బీసీ రాజకీయ యుద్ధభేరి సభ పండగ లా జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీసీ నాయకులు పాల్గొన్నారు.

